


# ఇదినిజం

RNI Regd.No: APTEL/2012/45871

సాయంకాలం దినపత్రిక

పొట్టిశ్రీరాములు నెల్లూరు | సంపుటి : 19 | సంచిక: 264 | ఎడిటర్: మాదాల వెంకటశేషగిరి | బుధవారం 03, జూన్ 2026 | పేజీలు : 08 | వెల: 02


## గోదావరి పుష్కరాలు-2027 ఏర్పాట్లపై చంద్రబాబు సమీక్ష



అమరావతి, జూన్ 2:(ఇదినిజం ప్రతినిధి): గోదావరి పుష్కరాలు-2027 ఏర్పాట్లపై సీఎం చంద్రబాబు నాయుడు మంగళవారం సమీక్ష నిర్వహించారు. వెలగపూడి సచివాలయంలో మంత్రివర్గ ఉపసంఘంతో కీలక సమావేశం నిర్వహించారు. 2027 జూన్ 26 నుంచి జూలై 7 వరకు గోదావరి పుష్కరాలు జరుగనున్నాయి. పుష్కరాల నిర్వహణ ఏర్పాట్లపై అధికారులకు సీఎం దిశానిర్దేశం చేశారు. భక్తులకు మెరుగైన సౌకర్యాల కల్పనపై చర్చలు జరిపారు. భద్రత, ట్రాఫిక్, పారిశుద్ధ్యంపై ప్రత్యేక ప్రణాళికలు రూపొందించారు. పుష్కరాల కోసం మౌలిక వసతుల అభివృద్ధిపై సమీక్ష నిర్వహించారు. నీటి వనరులు, రోడ్లు, ఆరోగ్య శాఖల సమన్వయంపై సమావేశంలో చర్చించారు. పుష్కర ఘాట్ల అభివృద్ధిపై అధికారులతో సీఎం సమీక్ష జరిపారు. పుష్కరాల నిర్వహణకు అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని చంద్రబాబు ఆదేశాలు జారీ చేశారు. ఈ సమావేశానికి ఎండోమెంట్స్ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి , నీటి పారుదల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు, మున్సిపల్ శాఖ మంత్రి నారాయణ, ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్, హోం మంత్రి వంగలపూడి అనిత, ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ హాజరవగా.. పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేశ్, రవాణా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి వర్చువల్‌గా హాజరయ్యారు. అలాగే సీఎస్ సాయి ప్రసాద్, డీజీపీ హరీశ్ కుమార్ గుప్తా, గోదావరి పుష్కరాల నోడల్ అధికారి వీరపాండియన్ సమీక్షకు హాజరయ్యారు.


## జగన్‌ను కలిసిన రాజధాని రైతులు



అమరావతి, (ఇదినిజం ప్రతినిధి): : ఏపీ మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డిని అమరావతి రాజధాని ప్రాంత రైతులు కలిశారు. తాడేపల్లిలోని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కేంద్ర కార్యాలయానికి పెనుమాక, ఉండవల్లి, నిడమర్రు, ఎర్రపాలెం, కురగల్లు గ్రామాలకు చెందిన రైతులు భారీగా తరలివచ్చి తమ సమస్యలను మాజీ సీఎం జగన్ దృష్టికి తీసుకెళ్లారు. మొదటి విడతలో భాగంగా తమకు కేటాయించాల్సిన రిటర్నబుల్ ప్లాట్స్ విషయంలో ఎదురవుతున్న ఇబ్బందులను జగన్‌కు రైతులు సుదీర్ఘంగా వివరించినట్లు తెలుస్తుంది.నినిదీంతో పాటు రెండో విడత భూసేకరణ పేరుతో ప్రభుత్వం అవలంబిస్తున్న విధానాలు, తద్వారా స్థానికంగా ఎదురవుతున్న ఇతర సమస్యలను కూడా రాజధాని రైతులు ఆయనకు విన్నవించారు. భూసేకరణ పేరుతో ప్రస్తుత ప్రభుత్వం తమను తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తోందని, కనీసం రైతులకు ముందస్తు సమాచారం కూడా ఇవ్వకుండా ఏకపక్షంగా నోటిఫికేషన్లు జారీ చేస్తున్నారని రైతులు జగన్ వద్ద ఆవేదన వ్యక్తం చేశారు. బాధితుల సమస్యలను ఓపికగా విన్న జగన్, వారికి వైఎస్సార్సీపీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు.

# 'సర్'ను సీరియస్‌గా తీసుకోండి..

## సీఎం చంద్రబాబు దిశానిర్దేశం



అమరావతి, జూన్ 2(ఇదినిజం ప్రతినిధి):మహానాడును వర్చువల్‌గా అద్భుతంగా నిర్వహించుకున్నామని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి, తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు వ్యాఖ్యానించారు. రెండు రోజుల మహానాడుకు 24.50 లక్షల మంది హాజరయ్యారని పేర్కొన్నారు. మంగళవారం మంగళగిరిలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్‌పై వర్క్‌షాప్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సీఎం చంద్రబాబుతో పాటు ఎమ్మెల్యేలు, ఎంపీలు, ఎమ్మెల్సీలు, ఇన్‌ఛార్జ్‌లు, పరిశీలకులు, బీఎల్ఏలు హాజరయ్యారు.

**నేతలపై సీఎం చంద్రబాబు సీరియస్..**

వారికి సర్‌పై శిక్షణతో పాటు ఓటర్ల జాబితా రివిజన్‌పై సీఎం చంద్రబాబు దిశానిర్దేశం చేశారు. శిక్షణ తరగతులకు హాజరుకాని నేతలపై సీరియస్ అయ్యారు. సర్ సమయంలో ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని దిశానిర్దేశం చేశారు. జులై 14వ తేదీ లోపు ఓట్లు ఉండేలా చూసుకోపోతే ఇబ్బందులు తప్పవని మందలించారు. సర్‌పై మూడు పార్టీలతో కో-ఆర్డినేషన్ కమిటీ కూడా వేస్తామని తెలిపారు. జులై 15 నుంచి ఆగస్టు నెలాఖరు వరకు ఇంటింటి ప్రచారం చేపట్టాలని ఆదేశించారు. సర్‌లోనూ కూటమి పార్టీల మధ్య సమన్వయం ఉండాలని సూచించారు. సర్‌ను అందరూ సీరియస్‌గా తీసుకోవాలని... ఎలాంటి నిర్లక్ష్యం ఉండొద్దని ఆదేశించారు. ఓట్ల ఎన్‌రోల్‌మెంట్ జరుగుతోందని తెలిపారు. ప్రతీ 20-25 ఏళ్లకోసారి స్పెషల్ ఇన్సెంటివ్ రివిజన్ జరుగుతుందని ప్రస్తావించారు. 2002 ఓటర్ల జాబితాను పరిగణనలోకి తీసుకుని స్పెషల్ ఇన్సెంటివ్ రివిజన్ ప్రక్రియను చేపడుతున్నారని అన్నారు. జులై 14వ తేదీలోగా రెండుసార్లు ఓట్ల మ్యాపింగ్ చేస్తారని వివరించారు.

**ఓట్ల చేరికలపై ప్రజలకు అవగాహన కల్పించాలి..**

ఈ రెండుసార్లు మ్యాపింగ్ జరిగేలోగా ఓట్ల చేరికలు ఖచ్చితంగా పూర్తి కావాలని సీఎం చంద్రబాబు ఆదేశించారు. ఓటర్‌గా నమోదు చేసుకోవడం.. ప్రజల బాధ్యత అని సూచించారు. ఓట్ల చేరికలపై ప్రజలకు అవగాహన కల్పించడం రాజకీయ పార్టీగా మన ప్రాథమిక బాధ్యత అని తెలిపారు. ఏ ఎన్నికలకైనా ఓటర్ల జాబితా అనేది చాలా కీలకమని అన్నారు. ఓటర్ల జాబితా ఆధారంగానే ఎన్నికల్లో వ్యూహాలు అమలు చేయగలమని.. ప్రణాళికలు సిద్ధం చేసుకోగలమని తెలిపారు. పార్టీ బలంగా ఉంటే... ప్రభుత్వం మరింత బలంగా ఉంటుందని చెప్పుకొచ్చారు. సర్‌పై రోజూ మానిటర్ చేస్తామని అన్నారు. మన ఓట్లు ఉన్నాయా..? లేవా..? అనేది నిరంతరం చూసుకోవాలని సూచించారు. ఏపీలో స్థానికులు వివిధ రకాల కారణాలతో ఇతర ప్రాంతాలకు వెళ్తారని చెప్పారు. వివిధ ప్రాంతాల్లో ఉన్నవారు పెద్దఎత్తున వచ్చి ఓట్లేయడం వల్లే కూటమికి 164 సీట్లు వచ్చాయని ప్రస్తావించారు. కూటమి పార్టీలను కూడా సమన్వయం చేసుకుని ముందుకెళ్లాలని నిర్దేశించారు. ఎన్నికలప్పుడే మిత్రపక్షాలతో కలుస్తామని.. మిగిలిన రోజుల్లో పట్టించుకోమంటే కుదరదని సీఎం హుకుం జారీ చేశారు.

**జనసేన, బీజేపీలతో సమన్వయం చేసుకోవాలి..**

ప్రభుత్వంలోనే కాదని.. అన్ని కార్యక్రమాల్లోనూ జనసేన, బీజేపీలతో సమన్వయం చేసుకోవాలని సీఎం చంద్రబాబు ఆదేశించారు. తన రాజకీయ చరిత్రలో 2024 ఎన్నికల్లో సాధించిన ఘన విజయం ఎప్పుడూ చూడలేదని పేర్కొన్నారు. కొత్త వారికి టికెట్లు ఇచ్చినా.. కూటమి పార్టీ అభ్యర్థి అనగానే ఓటేశారని చెప్పారు. పార్టీల మధ్య సమన్వయానికి సర్ మొదటి టెస్ట్ అని తెలిపారు. చాలామంది అనుచరులను కోరుకుంటారని... కానీ తాను నాయకులను కోరుకుంటానని చెప్పారు. సమర్థవంతమైన నాయకత్వం ఉంటే పార్టీకి బలం పెరుగుతుందని అన్నారు. 2024 ఎన్నికల ముందు మూడు పట్టభద్రుల ఎమ్మెల్సీలు గెలిచామని తెలిపారు. పూర్తిస్థాయిలో గ్రౌండ్‌వర్క్.. టెక్నికల్ వర్క్ చేసి అద్భుత విజయం సాధించామని అన్నారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో సునాయాసంగా గెలిచి చూపించామని చెప్పారు. గ్రాడ్యుయేట్ల ఎన్నికల్లో ఒకప్పుడు పోటీ చేసేవాళ్లం కాదని.. కానీ నాడు ఆ ఎన్నికల్లో పోటీ చేశామని తెలిపారు. ఆ ఎన్నికల్లో గెలిచామని.. అదీ మన నెట్‌వర్క్‌కు ఉన్న గొప్పదనమని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు.

**కుట్రలు చేసేందుకు గొడ్డలి పార్టీ వెనకాడదు..**

ఓటరు జాబితా నుంచి మన ఓట్లు తీసేసి.. వాళ్ల ఓట్లు చేర్చేలా కుట్రలు చేసేందుకు గొడ్డలి పార్టీ వెనకాడదని సీఎం చంద్రబాబు వ్యాఖ్యానించారు. రెండేళ్లల్లో ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను వివరించాలని అన్నారు. 45 రోజుల్లో ఇంటింటి ప్రచారం చేపట్టాలని.. పెద్దఎత్తున ప్రజల్లోకి వెళ్లాలని సీఎం సూచించారు. ఇంటింటి ప్రచారంలో తాను కూడా పాల్గొంటానని స్పష్టం చేశారు. ఈ ఇంటింటి ప్రచారంలో సైకిళ్ల మీద వెళ్లి ప్రజలను కలవాలని హుకుం జారీ చేశారు. వీలుంటే ఈ-సైకిళ్లపై ప్రచారం చేపట్టాలని.. తాను కూడా సైకిల్ మీదే ప్రచారం చేస్తానని తెలిపారు. ప్రధానిగా మోదీ 12 ఏళ్లు పూర్తి చేసుకున్నారని.. తాను నాలుగోసారి సీఎంగా ఉన్నానని ప్రస్తావించారు. వీటితో పాటు మన ప్రభుత్వాలు సాధించిన ప్రగతిపై పెద్దఎత్తున ప్రచారం చేపట్టాలని ఆదేశించారు.

**ఈ నెల 21న యోగా డే..**

ఈ నెల 21వ తేదీన యోగా డే నిర్వహిస్తున్నామని సీఎం తెలిపారు. అమరావతిలో 25 వేల మందితో యోగా నిర్వహిస్తామని వివరించారు. యోగా మన జీవన విధానంలో భాగం కావాలని సూచించారు. టీడీపీ అందరికి చెందిన పార్టీ అని... తెలుగు వాళ్ల పార్టీ అని వ్యాఖ్యానించారు. ప్రతివర్గాన్ని మనం ఓన్ చేసుకోవాలని నిర్దేశించారు. సోషల్ రీ-ఇంజినీరింగ్ చేసి పదవులు, సీట్ల కేటాయింపులు చేశామని అన్నారు. నామినేటెడ్ పదవుల్లోనూ.. పార్టీ పదవుల్లోనూ సోషల్ రీ-ఇంజినీరింగ్ చేపడుతున్నామని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు.

# జీహెచ్ఎంసీ ఎన్నికల్లో ఒంటరిగా పోటీ చేస్తాం..

## పవన్ కళ్యాణ్ కీలక వ్యాఖ్యలు

హైదరాబాద్, (ఇదినిజం ప్రతినిధి):ఓ విశ్లేషకుడి వ్యాఖ్యల వల్లే వివాదం మొదలైందని, ఆయనపై కేసులు పెట్టిన విషయం మొదట్లో తనకు తెలియదని ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ అన్నారు. తెలంగాణలో జనసేన 'నవ నిర్మాణ సభ'కు హైకోర్టు అనుమతి నిరాకరించడంతో పవన్ కళ్యాణ్ తన నివాసంలో మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తెలంగాణలో తనకు అధికారంపై ప్రేమ లేదని, కేవలం మార్పుపైనే ప్రేమ ఉందని అన్నారు. ఓ విశ్లేషకుడిపై కేసులు పెడితే.. ఆయనపై ఉన్న గౌరవంతో ఆ కేసులను ఉపసంహరించుకోవాలని తానే చెప్పానని అన్నారు. ఆ తర్వాత కూడా ఆయన ప్రెస్ క్లబ్‌లో ప్రెస్‌మీట్ పెట్టి మరీ నన్ను తిట్టారని వ్యాఖ్యానించారు. ఇలాంటి విశ్లేషకుల వల్లే కమ్యూనిజం అంతరించిపోయిందని విమర్శించారు. తెలంగాణలో వచ్చే ప్రతి సమస్యకూ ఆంధ్రవారే కారణమా? అని ఆయన ప్రశ్నించారు. తనకు సమాజంలో గొడవలు రేపడం ఇష్టం లేదని, అందుకే ఎన్నోసార్లు తగ్గి ఊరుకున్నానని పవన్ అన్నారు.

**గద్దరన్నకు మీరు ఏం చేశారు..?**

తెలంగాణకు అన్యాయం చేసిన పాలకులను ఉరితీసినా తప్పులేదు కానీ, పాలకులు వేరు, ప్రజలు వేరని.. పాలకులను తిట్టాలి తప్ప ప్రజలను కాదని పవన్ హితవు పలికారు. ప్రజా గాయకుడు గద్దర్ బతికున్న రోజుల్లో ఇప్పుడు మాట్లాడుతున్న వారంతా ఎక్కడున్నారని ప్రశ్నించారు. 'శరీరంలో బుల్లెట్లు దిగాయి, సరిగ్గా నడవలేకపోతున్నాను తమ్మి.. ఓ కారు కొనివ్వు'అని గద్దర్ అడిగితే.. మూడు రోజుల్లోనే ఆయనకు కారు కొనిచ్చానని గుర్తుచేశారు. ఇదే వైఎస్ఆర్ బతికి ఉన్ననాడు తెలంగాణపై కాంగ్రెస్ పార్టీ నేతల గొంతులంతా ఏమయ్యాయని ప్రశ్నించారు. తనపై తొలి కేసు నమోదైంది కూడా తెలంగాణలోనేనని పవన్ తెలిపారు.

**పాశం యాదగిరి తిట్టడం బాధేసింది..**

రాహుల్ గాంధీ, ప్రియాంకా గాంధీ దక్షిణాదిలో ఎక్కడైనా పోటీ చేయవచ్చని, గతంలో ఇందిరాగాంధీ మెదక్‌లో పోటీ చేస్తే తప్పులేదు కానీ, జనసేన తెలంగాణలో ప్రజల తరఫున పోరాటం చేస్తే కాంగ్రెస్ నాయకులకు ఎందుకు తప్పుగా కనిపిస్తోందని పవన్ సెటైర్లు వేశారు. పాశం యాదగిరి లాంటి సీనియర్ జర్నలిస్టు, విశ్లేషకులు కూడా తనను తిట్టడం బాధ కలిగించిందన్నారు. గతంలో వారితో తాను తన ఇంట్లోనే



చాలాసార్లు భేటీ అయ్యానని తెలిపారు. 'మీరు భయపెట్టే కొద్దీ.. మా గుండె మరింత గట్టిపడుతుంది' అంటూ విమర్శకులకు మాస్ వార్నింగ్ ఇచ్చారు.

**2029లో జనసేన తెలంగాణలో పోటీ చేస్తుంది..**


అయితే, తమపై జరుగుతున్న ఈ విమర్శల వెనుక రేవంత్ రెడ్డి గానీ, కేసీఆర్ గానీ ఉన్నారని తాను అనుకోవడం లేదన్నారు. రాష్ట్రాల మధ్య పెచ్చుమీరుతున్న ప్రాంతీయవాదంపై కేంద్ర ప్రభుత్వం దృష్టి పెట్టాలని పవన్ కళ్యాణ్ కోరారు. ఇక 2029 సాధారణ ఎన్నికల్లో బీజేపీ తమతో కలిసి వస్తుందో లేదో తెలియదు కానీ, తెలంగాణలో మాత్రం తప్పకుండా పోటీ చేస్తామని స్పష్టం చేశారు. ఇక్కడ తాను వ్యక్తిగతంగా పోటీ చేయబోనని, తన పార్టీ అభ్యర్థులు గెలిస్తే చాలని ఆయన వ్యాఖ్యానించారు. అలాగే రాబోయే జీహెచ్ఎంసీ ఎన్నికల్లో జనసేన పార్టీ సొంతంగా పోటీ చేస్తుందని పవన్ కళ్యాణ్ తేల్చి చెప్పారు.

## కావాలంటే అరెస్ట్ చేసుకోండి.. మమతా బెనర్జీ



పశ్చిమబెంగాల్, (ఇదినిజం ప్రతినిధి): అసెంబ్లీ ఎన్నికల తర్వాత రాష్ట్రంలో చోటుచేసుకున్న హింసాత్మక ఘటనలు, తన మేనల్లుడు అభిషేక్ బెనర్జీపై దాడిని వ్యతిరేకిస్తూ పశ్చిమ బెంగాల్ మాజీ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ కోల్‌కతాలో ధర్నా చేపట్టనున్నారు. అయితే, దీదీ ధర్నాకు అనుమతిచ్చేందుకు పోలీసులు నిరాకరించారు. ఈ క్రమంలో మమత మాట్లాడుతూ కీలక వ్యాఖ్యలు చేశారు. అనుమతి ఇవ్వకున్నా ధర్నా నిర్వహిస్తామని.. కావాలంటే తనను అరెస్టు చేసుకోవాలని పేర్కొన్నారు. ఈ మేరకు సామాజిక మాధ్యమాల్లో ఓ వీడియో పోస్టు చేశారు. భాజపా అధికారంలోకి వచ్చిన అనంతరం రాష్ట్రం మునపటిలా లేదని.. ప్రజలు భయంతో, ఆందోళనతో ఉంటున్నారని మమత ఆరోపించారు. వ్యక్తిగత ప్రయోజనాల కోసం నాయకులు పార్టీని వీడితే.. అది సంస్థ పునర్నిర్మాణానికి సాయపడుతుందన్నారు. దీనినుంచి టీఎంసీ మరింత బలంగా పుంజుకుంటుందన్నారు. పోలీసుల అనుమతి లేకపోయినా ధర్నా నిర్వహిస్తామని స్పష్టం చేశారు. అరెస్టు అయ్యేందుకు కూడా తాను సిద్ధంగా ఉన్నట్లు వెల్లడించారు. పోలీసులు ఒక రాజకీయ పార్టీని విచ్ఛిన్నం చేసేందుకు ప్రయత్నిస్తున్నారని ఆమె ఆరోపించారు. ప్రజాస్వామ్యబద్ధంగా ఇక్కడ నిరసన తెలిపేందుకు తనకు అనుమతి ఇవ్వకపోతే.. దిల్లీకి వెళ్తానని హెచ్చరించారు. అసెంబ్లీ ఎన్నికల తర్వాత దాదాపు 12 మంది టీఎంసీ కార్యకర్తలు హత్యకు గురయ్యారని.. వేలాది మంది పార్టీ కార్యకర్తలు అరెస్టయ్యారని మమత తెలిపారు.

## ఏలూరులో అగ్నిప్రమాదం.. ఇద్దరు మహిళలు సజీవదహనం



వేలేరుపాడు,పల్లెక్రాంతి :ఏలూరు జిల్లా వేలేరుపాడులో అగ్ని ప్రమాదం జరిగింది. నిద్రిస్తున్న సమయంలో ఇంటికి మంటలు అంటుకోవడంతో ఇద్దరు మహిళలు సజీవదహనమయ్యారు. వలగాని సావిత్రి (60), పూలమ్మ (65) నిద్రలోనే ప్రాణాలు విడిచారు. తెలంగాణలోని సూర్యాపేట నుంచి పూలమ్మ తన చెల్లిని చూసేందుకు ఏలూరు వచ్చినట్లు తెలుస్తోంది. మంటల ధాటికి ఇల్లూ పూర్తిగా దగ్ధమైంది. ఆ మంటలు వ్యాపించి పొరుగున ఉన్న మరో ఇల్లు కూడా కాలిబూడిదైంది.

ఈ దినిజం
RNI Regd.No: APTEL/2012/45871
సాయంకాలం దినపత్రిక

# సంపాదకీయం

బుధవారం 03, జూన్ 2026

## సర్‌పై గుబులు

మన రాష్ట్రంలో ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్.ఐ.ఆర్-సర్) ఈ నెల 5 నుంచి ప్రారంభమై సెప్టెంబర్ 22న తుది ఓటర్ల జాబితా ప్రచురణతో పూర్తవుతుందని కేంద్ర ఎన్నికల సంఘం (ఇసి) షెడ్యూలు ప్రకటించగా ఇక్కడి అధికార యంత్రాంగం అందుకు సమాయత్తమవుతోంది. వివాదాస్పద 'సర్'ను ప్రవేశపెట్టి అమలు చేస్తున్నది ఇసినే అయినా వెనకుండి నడిపిస్తున్నది కేంద్రంలోని మోడీ ప్రభుత్వమన్నది బహిరంగ రహస్యం. కాగా రాష్ట్రంలోని అధికార కూటమికి నేతృత్వం వహిస్తున్న తెలుగుదేశం పార్టీ, ప్రధాన ప్రతిపక్షం వైసిపి అధినేతలు చంద్రబాబు, జగన్.. ఇద్దరూ 'సర్' ఎక్కడ తమ కొంప ముంచుతుందోనని ఒక వైపు భయపడుతూనే 'సర్'ను తీసుకొచ్చిన ఇ.సి.ని, సదరు రాజ్యాంగబద్ధ సంస్థను ప్రభావితం చేస్తున్న బిజెపిని, ప్రధాని మోడీని, ఆయన ప్రభుత్వాన్ని పల్లెత్తి మాట్లాడకపోవడం ఆ రెండు పార్టీల రాజకీయ అవకాశవాదాన్ని తెలుపుతుంది. అధికార కూటమిలోని భాగస్వామ్యపార్టీ జనసేన చీఫ్ పవన్ కళ్యాణ్ వివాదాస్పద 'సర్'ను ప్రశ్నించలేదు. కాని ఆ పక్రియపై అప్రమత్తంగా ఉండాలని కార్యకర్తలను కోరారు. టిడిపి నిర్వహించిన 'మహానాడు'లో 'సర్'పై జాగ్రత్తగా ఉండాలని పార్టీ శ్రేణులను చంద్రబాబు హెచ్చరించారు. మంగళవారం తమ పార్టీ ఎంఎల్ఎలతో 'సర్'పైనే ప్రత్యేకంగా సమావేశం ఏర్పాటు చేశారు. సరిగ్గా టిడిపి 'మహానాడు' రోజునే జగన్ తమ పార్టీ నేతలతో నడిపిన సమావేశంలో ప్రధానంగా 'సర్'పైనే ఎక్కుపెట్టారు. తమిళనాడు, పశ్చిమబెంగాల్ ఎన్నికలు అక్కడి ప్రభుత్వాల ఓటమి, వ్యక్తిగతంగా ఆ రాష్ట్రాల ముఖ్యమంత్రుల పరాజయాలను గణాంకాలతో విశదీకరించారు. జగన్ ఇంకో అడుగు ముందుకేసి కేవలం ఉద్దేశపూర్వక ఓట్ల తొలగింపులే కాదు చేర్పింపులు కూడా డేంజరేనంటున్నారు. చంద్రబాబు, జగన్.. ఇద్దరూ 'సర్'పై గుబులుగా ఉన్నారని వారి వ్యాఖ్యలతో అర్థమవుతుంది. ఇ.సి. 'సర్'ను చివరిగా వాజపేయి ప్రధానిగా ఉన్న సమయంలో 2002లో చేపట్టింది. అయితే అప్పటికి ఇప్పటికీ 'సర్'కు ఇ.సి. ప్రవేశపెట్టిన నిబంధనలు, ఓటు హక్కు కోసం పౌరులను చూపించమంటున్న కొన్ని పత్రాలే సమస్య. పౌరులు తాము ఓటర్లుగా జాబితాలో కొనసాగాలన్నా, కొత్తగా చేరాలన్నా పౌరసత్వం నిరూపించుకోవాలన్న షరతు రాజ్యాంగ విరుద్ధమైనది. ఇది సార్వత్రిక ఓటు హక్కును దెబ్బతీస్తుంది. 'సర్'ను చేపట్టిన పలు రాష్ట్రాలలో చిన్న కారణాలతో ఓటు తొలగించబడిన, అనుమానాస్పద జాబితాలో చేర్చి ఓటు నిరాకరించబడిన వారు లక్షలాదిగా ఉన్నారు. వీరందరూ వారి ఓటు హక్కును కోల్పోయారు. పశ్చిమబెంగాల్‌లో 91 లక్షల ఓట్లు తొలగించారు. న్యాయస్థానం ద్వారా 27 లక్షల ఓట్లకు పరిష్కారం లభించినా వారు ఓటు వేయలేకపోయారు. తొలగించిన 91 లక్షల ఓట్లనూ ప్రత్యేకంగా పరిశీలించాలంటే కనీసం నాలుగైదేళ్లయినా పడుతుందని ప్రత్యేక ట్రిబ్యునల్ జడ్జి వెల్లడించారంటే పరిస్థితి ఎంత లోపభూయిష్టమో తెలుస్తుంది. 'సర్' ప్రక్రియలో ఓట్లు కోల్పోయిన వారికి బీహార్, బెంగాల్‌లలో రాష్ట్ర ప్రభుత్వాలు సంక్షేమ కార్యక్రమాలు కూడా నిలిపివేయడం దారుణం. ఈ ప్రమాదాన్ని గుర్తెరగాలి. ఓట్లు కోల్పోయిన వారిలో అత్యధికంగా బలహీనులు, వలసదారులు, పేదలు, దళితులు, ఆదివాసీలు, మైనార్టీలు, సమాజంలో ఇతర వెనకబడిన తరగతులే ఎక్కువ. మోడీ ప్రభుత్వం 'సర్' ద్వారా దేశ ప్రజలు తీవ్రంగా వ్యతిరేకించిన జాతీయ పౌర పట్టిక (ఎన్‌సిఆర్)ను పరోక్షంగా ప్రవేశపెట్టేందుకు కుట్రలు పన్నింది. ఆ కొనసాగింపుగా పార్లమెంట్‌లో సి.ఎ.ఎ. బిల్లుకు టిడిపి, వైసిపి పోటీపడి మద్దతిచ్చాయి. ఒక్క సి.ఎ.ఎ. బిల్లే కాదు కేంద్రం తీసుకొచ్చే ప్రతి బిల్లుకూ టిడిపి, వైసిపి, జనసేన ఓటేసి గెలిపించి బిజెపిని, మోడీని మెప్పిస్తున్నాయి. 'సర్' నిజస్వరూపాన్ని వామపక్షాలు మాత్రమే బయటపెట్టి ఎండగట్టాయి. ఇ.సి. వద్ద జరిగిన సమావేశంలో నిజాయితీగా, పారదర్శకంగా 'సర్' నిర్వహించాలని, అర్హులైన ఏ ఒక్కరి ఓటు పోకూడదని డిమాండ్ చేశాయి. 'సర్'తో జాగ్రత్తని తమ శ్రేణులను అప్రమత్తం చేస్తున్న టిడిపి, వైసిపి తమ రాజకీయ లాభనష్టాలను బేరీజు వేసుకుంటున్నాయి తప్ప ఆ ప్రక్రియను తమ విద్వేష రాజకీయాలకు వాడుకుంటున్న బిజెపి, మోడీ పట్ల ప్రభు భక్తి ప్రదర్శించడం వంచనే కాగలదు. పాలకవర్గ పార్టీల విన్యాసాలెలా ఉన్నా ప్రజలు అప్రమత్తం కావాలి.

## యుద్ధంతో చమురు ధరలు పైపైకి ... భారాలు ప్రజలపైకి





పశ్చిమాసియాలో సాగుతున్న యుద్ధంతో ప్రపంచ ముడిచమురు ధరలు బ్యారెల్‌కు 100 డాలర్ల మార్కు దాటేసింది. దేశంలో కొన్ని రాష్ట్రాల్లో అసెంబ్లీలకు ఎన్నికలు జరుగుతూ వుండడంతో మోడీ ప్రభుత్వం ఆ ఎన్నికలు పూర్తయ్యేంత వరకూ పెట్రోల్, గ్యాస్ ధరలను పెంచకుండా నిలుపుజేసింది. ఎన్నికలు పూర్తి కాగానే ఇప్పటికి మూడు రౌండ్లు పెట్రో ధరలను పెంచింది. ఇంక ముందు కూడా పెంచుతుందని గట్టిగా చెప్పవచ్చు. కేవలం బిజెపి సమర్థకులే గాక, అనేకమంది ఆర్థికవేత్తలు ఈ విధంగా ప్రజలపైకి పెరిగిన చమురు భారాలను నెట్టడం అనివార్యంగా జరగవలసిన సహజమైన చర్యగా పరిగణిస్తున్నారు. మన దేశ ఆర్థిక వ్యవస్థ నడక తీరు గురించిన వారి అవగాహన లోపభూయిష్టంగా ఉండడం వల్లే వారావిధంగా పొరపాటు పడుతున్నారు. ప్రాథమికమైన విషయం ఏమంటే పెట్రో ఉత్పత్తుల డిమాండ్ వాటి ధరలు పెరిగేటప్పుడు తగ్గేదీ కాదు, తగ్గినప్పుడు వాటి డిమాండ్ పెరిగేదీ కాదు. పెట్రో ఉత్పత్తుల ధరలు పెరిగినప్పుడు వాటి వినియోగదారులు వేరే సరుకుల కొనుగోలు తగ్గించి పెట్రో ఉత్పత్తులను కొనుగోలు చేస్తారు. అందుచేత పెట్రో ఉత్పత్తుల ధరలు పెరిగినప్పుడు వాటి డిమాండ్ తగ్గిపోదు కాని వేరే ఇతర సరుకుల డిమాండ్ పడిపోతుంది. దాని ఫలితంగా ఆర్థిక వ్యవస్థ మాంద్యం దిశగా అడుగులు వేస్తుంది. చమురు ఉత్పత్తుల సరఫరా ఎంతగా తగ్గితే అంతగా వాటి ధరలు పెరుగుతాయి. తగ్గిపోయిన సరఫరాకు తగ్గట్టు వాటి డిమాండ్ తగ్గిపోవాలంటే అంత ఎక్కువగా వాటి ధరలు పెరగాలి. అప్పుడు ఆర్థిక వ్యవస్థ అంత తీవ్రంగా మాంద్యంలో కూరుకుపోతుంది. అయితే, ఎక్కువ సందర్భాల్లో చమురు ధరలు పెరగడం అనేది దాని సరఫరా తగ్గినందువలన సంభవించేది కాదు. నిజానికి ఇప్పుడు ఒకవైపు యుద్ధం కొనసాగుతున్నా, చమురు నిల్వలు సరఫరాను కొనసాగించగల స్థాయిలోనే ఉన్నాయి. చమురు నిల్వలకు కొరత ఏర్పడబోతుందన్న అంచనాలు, దానివలన ధరలు పెరగనున్నాయన్న అంచనాలు వచ్చి వాస్తవ చమురు ధరల పెరుగుదలకు దోహదం చేస్తాయి. అయితే, మనం ప్రస్తుతం వాస్తవంగానే చమురు సరఫరా తగ్గిందని, దానివల్లే అంతర్జాతీయ ధరలు పెరిగాయని వాదన కోసం అంగీకరిద్దాం. ఈ విధంగా ప్రపంచ చమురు ధరలు పెరిగినప్పుడు ఏ దేశంలోనైనా అనుసరించగల విధానాలు రెండు విధాలుగా ఉంటాయి. మొదటిది: దేశంలో పెట్రో ఉత్పత్తుల ధరలను, వాటిని ఉపయోగించి తయారు చేసే ఇతర ఉత్పత్తుల ధరలను పెరగనివ్వడం. ధరల పెరుగుదల. మాంద్యం కారణంగా ఆ ఉత్పత్తుల డిమాండ్ తగ్గిపోయి, తగ్గిన చమురు సరఫరాలకు తగినట్టు సర్దుబాటు కావడం ఒక విధానం. ఈ విధానం వలన ఆర్థిక మాంద్యం అనివార్యంగా ఏర్పడుతుంది. వాస్తవానికి ఆర్థిక మాంద్యం వల్లే చమురు సరఫరాకు, డిమాండ్‌కు మధ్య సమతూకం ఏర్పడుతుంది. ఇక రెండవ విధానం: దేశీయంగా చమురు ఉత్పత్తుల ధరలను పెంచకుండా ఉండడం, పెట్రో ఉత్పత్తుల సరఫరాను రేషనింగ్ ద్వారా నియంత్రించడం. అందువలన ఇతర సరుకుల వినిమయం కోసం చేసే ఖర్చు దారి మళ్ళకుండా యథాతథంగా కొనసాగుతుంది. అందువలన ఆర్థిక మాంద్యం ఏర్పడదు. ఈ రేషనింగ్‌ను అమలు చేసేటప్పుడు పెట్రో ఉత్పత్తులను ముడిసరుకులుగా వాడే పరిశ్రమలకు సరఫరా కోత పెట్టకుండా కొనసాగించాలి. ప్రధానంగా సంపన్న వర్గాల వినియోగాన్ని నియంత్రించాలి. పెట్రో ఉత్పత్తుల సరఫరాను రేషనింగ్ చేసినందువలన వాటి కోసం చేయవలసిన ఖర్చు వేరే ఇతర, దేశీయంగా ఉత్పత్తి అయ్యే సరుకుల వినిమయం కోసం ఖర్చు అవుతుంది. అందువలన దేశీయంగా ఆ సరుకుల డిమాండ్ పెరుగుతుంది. అది ఉపాధి కల్పనకు దారి తీస్తుంది. అందుచేత మొదటి విధానం ఆర్థిక మాంద్యానికి దారి తీస్తే, రెండో విధానం మరింత ఎక్కువ ఉపాధి కల్పనకు, ఉత్పత్తి పెరుగుదలకు దారి తీస్తుంది. ఇలా చెప్పడం మొదట విడ్డూరంగా అనిపించవచ్చు. ప్రపంచ చమురు ఉత్పత్తులు తగ్గిపోయి, చమురు దిగుమతి తగ్గిపోతే ఆ దేశంలో ఉత్పత్తి ఎలా పెరుగుతుంది? ఉపాధి ఎలా పెరుగుతుంది? అన్న సందేహాలు వస్తాయి. చమురు దిగుమతులు తగ్గినప్పుడు ఆ ప్రభావం వలన వినిమయం కూడా తగ్గిపోయి, ప్రత్యామ్నాయాల వైపు దృష్టి మళ్ళి దేశీయ ఉత్పత్తుల కోసం డిమాండ్ పెరుగుతుందని గ్రహించగలిగితే, దేశ ఆర్థిక వ్యవస్థ మీద ఈ విధానం కలిగించగల బహుళ ప్రభావాలు విదితమౌతాయి. మరి ప్రపంచవ్యాప్తంగా చమురు ధరలు పెరిగినప్పుడు దేశీయంగా పెట్రో ఉత్పత్తుల ధరలను పెంచకపోతే ఆ పెట్రో ఉత్పత్తులను దేశీయంగా ఉత్పత్తి చేసేవారు. పంపిణీ చేసేవారు నష్టపోతారు కదా. అప్పుడేం చేయాలి?

ఆ నష్టాన్ని ప్రభుత్వం సబ్సిడీ ద్వారా భరించవచ్చు. ఆ మేరకు బడ్జెట్‌లో ద్రవ్య లోటును పెంచవచ్చు. ఆ బడ్జెట్ లోటు పెరగడం పెద్ద సమస్యేమీ కాదు. ప్రపంచ చమురు ధరలు 20 శాతం పెరిగాయనుకుందాం. అప్పుడు దేశంలోకి దిగుమతయ్యే చమురు 10 శాతం తగ్గిపోయిందనుకుందాం. అప్పుడు చమురు దిగుమతులకు మనం డాలర్ల రూపంలో చెల్లించవలసినది 8 శాతం పెరుగుతుంది. ఈ అదనపు విదేశీ మారక ద్రవ్యాన్ని ఎలాగో ఒకలాగ పోగేయాల్సిందే. ఒకవేళ మన దగ్గరున్న డాలర్ నిల్వల నుండి విడుదల చేశారనుకుందాం. అప్పుడు మొదటి విధానాన్ని అమలు చేస్తే, పెట్రో ఉత్పత్తుల ధరలు పెరుగుతాయి. పెట్రో ఉత్పత్తిదారులు, పంపిణీదారులు వినియోగదారుల నుండి రూపాయల్లో తమకు అవసరమైన అదనపు వనరుల్ని పొందుతారు. అదే రెండో విధానం అమలు చేస్తే, పెట్రో ఉత్పత్తుల ధరలు పెరగవు కనుక వారు తమకు కావలసిన అదనపు వనరులను నేరుగా ప్రభుత్వం నుంచే పొందుతారు. అంటే ఈ రెండవ విధానం అమలు చేస్తే అప్పుడు ప్రభుత్వం మీద, రిజర్వు బ్యాంక్ మీద, పెట్రో ఉత్పత్తుల కంపెనీల మీద భారం పడుతుంది. ఈ పెట్రో ఉత్పత్తుల కంపెనీల్లో ప్రభుత్వ రంగంలో కూడా ఉన్నాయి కదా. అప్పుడు అంతిమంగా ద్రవ్య లోటు పెరుగుతుంది. కాని స్థూల డిమాండ్ పడిపోకుండా నిలబడుతుంది. అందువలన అది ఆర్థిక మాంద్యానికి దారి తీయదు. పెట్రో ఉత్పత్తుల రేషనింగ్ ద్వారా సంపన్నుల వినిమయాన్ని అదుపు చేస్తే అప్పుడు వారి వినిమయం వేరే ఉత్పత్తులవైపు మరలుతుంది. ఉపాధి కూడా పెరగవచ్చు. అంతే కాదు, శ్రామిక ప్రజల కొనుగోలు శక్తి, జీవన ప్రమాణాలు పడిపోకుండా నిలబడతాయి. ఒకవేళ పెట్రో రేషనింగ్ కారణంగా చేయవలసిన ఖర్చు మిగిలిపోయినదానిని సంపన్నులు ఇతర సరుకుల వినిమయం వైపు మళ్ళించకుండా దాచేస్తే? అప్పుడు అదనపు డిమాండ్ ఏర్పడదు, అదనపు ఉపాధీ కలగదు. కాని ప్రభుత్వం ద్రవ్యలోటును పెంచి తన వ్యయాన్ని పెంచి తద్వారా డిమాండ్‌ను, ఉపాధిని పెంచడానికి ఎప్పుడూ అవకాశం ఉండనేవుంది. కేవలం సంపన్నుల వినిమయాన్ని మాత్రమే రేషనింగ్ ద్వారా అదుపు చేస్తే దానివల్లే పెట్రో వినిమయం అవసరమైన మోతాదు మేరకు తగ్గిపోతుందని కూడా చెప్పలేము. కాని రేషనింగ్ వెనుక

తర్కాన్ని అంగీకరిస్తే, అప్పుడు రేషనింగ్‌ను సంపన్న వర్గాల వారికి తోడు రక్షణ రంగం వంటి భారీ స్థాయి వినిమయం జరిగే రంగాలకు కూడా వర్తింపజేయవచ్చు. తగిన సంప్రదింపుల ద్వారా ఇది సాధ్యమే. 2013లో ఇదే విధంగా జరిగింది. అప్పుడు ప్రభుత్వం దగ్గర మిగిలే ఆర్థిక వనరులను ఇతర రంగాలకు మళ్ళించి దేశీయంగా డిమాండ్‌ను పెంచుకోవచ్చు. అయితే, ఈ రెండో విధానాన్ని అంతర్జాతీయ ద్రవ్య పెట్టుబడి ఏమాత్రమూ అంగీకరించదు. అందుచేత నయా ఉదారవాద విధానం అమలౌతున్న దేశాల్లో ఈ రెండవ విధానం అమలు జరిగే అవకాశమే లేదు. శ్రామిక ప్రజల జీవన ప్రమాణాలను నిలబెట్టడం, పెట్రో ఉత్పత్తుల రేషనింగ్, ద్రవ్య లోటును పెంచడం వంటివి అంతర్జాతీయ ద్రవ్య పెట్టుబడికి ఆమోదయోగ్యం కానేకాదు. మరి మన బిజెపి ప్రభుత్వం ఆ అంతర్జాతీయ ద్రవ్య పెట్టుబడి గొడుగు నీడనే కొనసాగుతున్నది కదా. అందుచేత పెట్రో ఉత్పత్తుల ధరలను పెంచడం గాని, తద్వారా కోట్లాదిమంది ప్రజల మీద భారాలను మోపడం కాని, దేశ ఆర్థిక వ్యవస్థలో మాంద్యం పెరగడానికి దోవ తీయడం కాని మోడీ ప్రభుత్వానికి ఎంతమాత్రమూ అభ్యంతరకరం కాదు. 1973-74లో మొదటిసారి ప్రపంచ వ్యాప్తంగా చమురు ధరల పెంపుదల తాకిడిని చవిచూసినప్పుడు మన ప్రభుత్వమే కాదు, చాలా మూడవ ప్రపంచ దేశాలు సైతం పెట్రో ఉత్పత్తుల ధరలను పెంచి తప్పు చేశాయి. ఇప్పుడు మళ్ళీ అదే తప్పు జరుగుతోంది. పెట్రో ఉత్పత్తుల ధరలు పెరగడంతో, తక్కిన ఉత్పత్తుల వినియోగం బాగా తగ్గిపోయింది. పైగా వినియోగదారులే పెట్రో ధరల పెంపు భారాన్ని కూడా భరించవలసి వచ్చింది. దాంతో సర్వత్రా ద్రవ్యోల్బణ పరిస్థితులు నెలకొన్నాయి. ద్రవ్యోల్బణం పెరగ్గానే ద్రవ్య పెట్టుబడి పొదుపు చర్యలను చేపట్టాలని ఒత్తిడి చేస్తుంది. దాంతో ద్రవ్యోల్బణంతోబాటు 1975 నాటికి తీవ్ర ఆర్థిక మాంద్యం కూడా నెలకొంది. ఇప్పుడు మళ్ళీ అదే జరుగుతోంది. దీనికి బలైపోయేది మాత్రం శ్రామిక ప్రజానీకమే. ఈ పెట్రో-రేషనింగ్ అనేదేమీ కొత్త వ్యవహారం కాదు. బీజింగ్‌లో, పారిస్‌లో కొన్ని నంబర్ల వాహనాలను కొన్ని దినాల్లో రోడ్లపై తిరగడానికి అనుమతించరు. ఢిల్లీలో కూడా ఇటువంటిదే ఒక ప్రయత్నం జరిగింది. అప్పుడు కాలుష్యాన్ని నియంత్రించడం కోసం ఆ విధంగా చేశారు. అయితే, ఆ విధానానికి పలు మినహాయింపులు ఇవ్వడంతో అది పెద్దగా విజయవంతం కాలేదు. కాని తగిన పద్ధతిలో కట్టుదిట్టంగా దానిని అమలు చేయడం సాధ్యమే. కాని బిజెపి ప్రభుత్వం మోకాళ్ళు జారిపోయి వెంటనే పెట్రో ఉత్పత్తుల ధరలను పెంచివేసింది. దీని వలన శ్రామిక ప్రజానీకం ఎన్నో ప్రతికూల పరిస్థితులను చవిచూడవలసి వస్తుంది.

**ప్రభాత్ పట్నాయక్**

## దొంగ బాబాల భూ ఆక్రమణలు



మా పరిపాలన పారదర్శకమని ముఖ్యమంత్రిగారు తరచూ అంటుంటారు. ప్రభుత్వ భూములు ఆక్రమిస్తే తాట తీస్తాను అంటారు, జైలుకు పంపుతాం అంటారు. ఇవి కేవలం ప్రకటనలకే పరిమితం అయిపోతున్నాయి. ఆచరణలో శూన్యం అని తేలిపోయింది. అటవీశాఖ మంత్రి పవన్ కల్యాణ్ గారు తిరుపతి జిల్లాలో పెద్దిరెడ్డి ఆక్రమించిన అటవీ భూములను స్వాధీనం చేసుకున్నాం, కడప జిల్లాలో సజ్జల రామకృష్ణారెడ్డి ఆక్రమించిన భూములను స్వాధీనం చేసుకున్నాం, ఇంకా ఉంటే రిపోర్టు తయారుచేయండి. అంతు చూస్తాను... అని నాలుగు రోజులక్రితం అటవీ శాఖ ఉన్నతాధికారులతో అన్నారు. మరి తిరుపతి జిల్లాలోనే 20 ఏళ్ళ నుండి బి.ఎన్ కండ్రిక మండలంలో కల్లివెట్టు గ్రామపరిధి లోని 21 డీప్ ఫారెస్ట్ భూమిని కల్కి ఆక్రమించి అటవీ నిబంధనలకు వ్యతిరేకంగా ఆశ్రమంలోకి విదేశీయులను రప్పించి చెక్క భజనలు చేస్తుంటే కనిపించటం లేదా. ఈ భూమిని రెవెన్యూ వారు తప్పుడు రికార్డులు సృష్టించి అటవీభూమిని రెవెన్యూ భూమిగా మార్చి కల్కికి కట్టబెట్టాలని కుట్ర పన్నుతున్నారు. అటవీ శాఖామంత్రి కార్యాలయానికి ఉత్తరాలు రాసినా ఫలితం లేదు. ఇకపోతే, ప్రకాశం జిల్లాలో గుడ్లూరు మండలం చెవూరు సాగుచెరువు సర్వేనంబర్ 879 లో కోట్లాది రూపాయల విలువచేసే భూమి ఆక్రమించి రామదూత ఆశ్రమం పేరుతో 25 సంవత్సరాలుగా మోసం చేస్తున్నాడు. లోకాయుక్త లో కేసు వెయ్యగా 2021 లో ప్రిన్సిపల్ సెక్రెటరీ ఉషారాణి గారు అంతకు ముందు కలెక్టరు పెట్టిన అమ్మకాన్ని రద్దు చేసి స్వాధీనం చేసుకోవాలని ఆదేశించారు.

**నార్నె వెంకటసుబ్బయ్య.**

# టీడీపీఎమ్మెల్యేలతో సీఎం భేటీ...





మంగళగిరి (ఇదినిజం ప్రతినిధి)::టీడీపీ కేంద్ర కార్యాలయం ఎన్టీఆర్ భవన్‌లో టీడీపీ ఎమ్మెల్యేలతో సీఎం చంద్రబాబు కీలక భేటీ అయ్యారు. S.I.R. ప్రక్రియలో ఓటరు వెరిఫికేషన్ సమయంలో ఎలా వ్యవహరించాలో ఎమ్మెల్యేలకు సీఎం చంద్రబాబు దిశానిర్దేశం చేశారు. ఈ నెల 25 నుంచి పార్టీ నాయకులంతా ఇంటింటికీ వెళ్లాలని సీఎం చంద్రబాబు ఆదేశించారు కూటమి ప్రభుత్వానికి రెండేళ్లు పూర్తయిన సందర్భంగాజరిగిన అభివృద్ధి, నెరవేర్చిన హామీలను, రాబోయే మూడేళ్లలో ఏం చేస్తామో ప్రజలకు వివరించాలని సీఎం చంద్రబాబు తెలిపారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో ఘన విజయానికి వ్యూహాలు వైసీపీ విషప్రచారాన్ని ధీటుగా తిప్పికొట్టాలని ఈ సందర్భంగా తెలియజేసారు.

# మండల పరిషత్ కార్యాలయ సిబ్బంది మాయాజాలం....

### సొంత వాహనాన్ని గవర్నమెంట్ వాహనంగా మార్చిన ఘనులు....

చిల్లకూరు. (ఇదినిజం ప్రతినిధి)::నెల్లూరు జిల్లా చిల్లకూరు మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో సిబ్బంది ప్రభుత్వ నిబంధనలను తుంగలో తొక్కి ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నారు. నాన్ ట్రాన్స్పోర్ట్ వాహనానికి గవర్నమెంట్ ఆన్ డ్యూటీ అంటూ స్టిక్కర్ వేయించుకొని మోటార్ వెహికల్ యాక్ట్ ను అవమానిస్తూ... దర్జాగా తిరుగుతున్నారు. నాన్ ట్రాన్స్పోర్ట్ వాహనానికి గవర్నమెంట్ ఆన్ డ్యూటీ అని స్టిక్కర్ వేయించుకోవడానికి అనుమతి ఎవరు ఇచ్చారో అర్థం కాని అయోమయ స్థితిలో మండల ప్రజానీకం. చట్టాలను పరిరక్షించాల్సిన అధికారులే చట్టాలను ధిక్కరిస్తుంటే సామాన్య ప్రజల పరిస్థితి ఏమిటి? అంటూ ప్రశ్నలు మొదలవుతున్నాయి. నాన్ ట్రాన్స్పోర్ట్ వాహనానికి గవర్నమెంట్ ఆన్ డ్యూటీ అని రాయడానికి ఏమీ అనుమతులు ఉన్నాయి... ఆ విషయాన్ని =.ఎ.ా కార్యాలయానికి సమాచార హక్కు చట్టం ద్వారా దరఖాస్తు పంపేయోచనలో మండల ప్రజానీకం ఉన్నారని తెలుస్తోంది. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి నాన్ ట్రాన్స్పోర్ట్ వాహనానికి గవర్నమెంట్ ఆన్ డ్యూటీ అని రాయడానికి హక్కు ఎవరు ఇచ్చారు అన్న విషయాన్ని విచారణ జరిపించి ప్రజలకు చట్టాల మీద ఉన్న నమ్మకాన్ని కాపాడాలని మండల ప్రజలు కోరుకుంటున్నారు.






# కూటమి ప్రభుత్వం మెగా డీఎస్సీ కాదు,దగా డీఎస్సీ

### తిరుపతిలో వైయఎస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ యువజన విభాగం ఆధ్వర్యంలో విజయవంతంగా నిరసన కార్యక్రమం. సత్యవేడు నియోజకవర్గం యువజన విభాగం నిరసన తెలిపిన నాయకులు.

సూళ్లూరుపేట డివిజన్ ఇన్చార్జి తిరుపతి (ఇదినిజం ప్రతినిధి): :తిరుపతి జిల్లా సత్యవేడు నియోజకవర్గం నుంచి జనసమీకరణతో విజయవంతం కృషి చేసిన నియోజక వర్గ యువజన విభాగం కన్వీనర్ వినోద్ కుమార్ యాదవ్, శిబి చక్రవర్తి లను అభినందించిన స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ భూమన అభినయ్ రెడ్డి జిల్లా అధ్యక్షుడు ఉదయ్ వంశీ కూటమి ప్రభుత్వం ఇచ్చిన మెగా డీఎస్సీ కాదు దగా డీఎస్సీ అంటూ వైయఎస్,ఆర్ కాంగ్రెస్ పార్టీ యువజన విభాగం ఆధ్వర్యంలో తిరుపతిలో విజయవంతంగా జరిగిన నిరసన కార్యక్రమంలో సత్యవేడు నియోజకవర్గం యువజన విభాగం అధ్యక్షుడు వినోద్ కుమార్ యాదవ్, రాష్ట్ర ప్రతినిధి శిబి చక్రవర్తి ఆధ్వర్యంలో యువత సమీకరణతో విశేష స్పందన లభించింది. నియోజకవర్గం నుంచి యువత జనసమీకరణతో విజయవంతంకు



కృషి చేసిన నియోజకవర్గ యువజన విభాగం కన్వీనర్ వినోద్ కుమార్ యాదవ్ రాష్ట్ర ప్రతినిధి శిబి చక్రవర్తి లను స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ భూమన కరుణాకర్ రెడ్డి, జిల్లా యువజన విభాగం అధ్యక్షుడు ఉదయ్ వంశీ ఇతర జిల్లా ముఖ్య నేతలు అభినందించి సత్కరించారు. ఇదే స్ఫూర్తిగా వచ్చే

ఎన్నికల్లో కూటమి ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టి ప్రజల్లో చైతన్యం కల్పించడశీ ద్వారా వైయస్ జగన్మోహన్ రెడ్డి నాయకత్వంలో వైయస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి తీసుకురావడానికి

సమష్టిగా కృషి చేద్దామని వారు ఈ సందర్భంగా వినోద్ కుమార్ యాదవ్ శిబి చక్రవర్తిలకు ప్రత్యేక అభినందనలు తెలిపారు.

# ఎం వి రావు ఫౌండేషన్ ఆధ్వర్యంలో గిరిజన కాలనీలో గర్భిణీ స్త్రీలకు సామూహిక శ్రీమంతాలు.

వాకాడు. (ఇదినిజం ప్రతినిధి)::తిరుపతి జిల్లా వాకాడు, చిట్టమూరు మండలాల్లోని గిరిజన కాలనీలో ఉన్న అంగన్వాడీ కేంద్రాల్లో ఉన్న గర్భిణీ స్త్రీలకు మంగళవారం కోట మండలం చెందోడు గ్రామానికి చెందిన ఎం వి రావు ఫౌండేషన్ నిర్వాహకులు సామూహిక శ్రీమంతాలు నిర్వహించారు. కోట ఐసిడిఎస్ ప్రాజెక్టు పరిధిలోని వాకాడు మండలం కొండూరు పంచాయతీ పరిధిలో ఉన్న బూడిదల వాగు గిరిజన కాలనీలో ఉన్న అంగన్వాడీ కేంద్రంలో సామూహిక శ్రీమంతాలు నిర్వహించి గర్భవతులకు సారే చీర గాజులు పసుపు కుంకుమ పూలు పండ్లు స్వీటు హిందూ సాంప్రదాయ బద్ధంగా సామూహిక శ్రీమంతం నిర్వహించారు. అదేవిధంగా కిశోర బాలికలకు పౌష్టికాహారాన్ని అందజేసి, వేసవి వడగాలిపులకు గురికాకుండా ముందస్తు జాగ్రత్త చరిగా హోమియో మందులను పంపిణీ చేశారు. బూడిదల వాగు గిరిజన కాలనీలో కిశోర బాలికలకు పౌష్టికాహారాన్ని అందజేయడమే కాక వేసవి కాలులకు వడదెబ్బకు గురి కాకుండా హోమియో మందులను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎం. వి రావు ఫౌండేషన్ చైర్మన్ ముప్పవరపు లీలా మోహన్ కృష్ణ కార్యదర్శి ఎం విజయలక్ష్మి అంగన్వాడీ సిబ్బంది విజయమ్మ అరుణమ్మ గర్భవతులు కిశోర బాలికలు అంగనవాడి పరిధిలోని చిన్నారులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు





# గుంటూరు పొగాకు బోర్డు ఎదుట రైతుల మహాధర్నా....

### సమస్య పరిష్కారానికి చొరవ కోరుతూ మర్రిపాడు పొగాకు రైతులు హాజరు....



మర్రిపాడు.( (ఇదినిజం ప్రతినిధి)::):పొగాకు మార్కెట్‌లో నెలకొన్న సంక్షోభం నుంచి రైతులను గట్టెక్కించేందుకు, గిట్టుబాటు ధర సాధన కోసం దక్షిణాదిలోని పలు వేలం కేంద్రాలకు చెందిన సాగుదారులు సోమవారం గుంటూరు పొగాకు బోర్డులో జరిగిన మహాధర్నా లో పాల్గొన్నారు. ఈ మహాధర్నా కు మర్రిపాడు మండలానికి చెందిన డీసీపల్లి పొగాకు బోర్డు పరిధిలోని డీసీ పల్లి రైతు సంక్షేమ సంఘం అధ్యక్షులు మూలి. వెంగయ్య,కార్యదర్శి చంద్ర. నారాయణ స్వామి,జాయింట్ సెక్రటరీ గంగినేని. రవీంద్రబాబు,ఉపాధ్యక్షులు ఓబులు రెడ్డి,శ్రీనువాసులు రెడ్డి, పార్లపలి. జనార్ధన్ రెడ్డి,రాట కొండరాములు,నరసింహరెడ్డి,బారెడ్డి. వెంకటసుబ్బారెడ్డి,ఆరికట్ల. శ్రీనువాసులు తదితర క్లస్టర్ సభ్యులు,రైతు నాయకులు,రైతులు 75 మంది పాల్గొన్నారు. ప్రస్తుత మార్కెట్ సంక్షోభానికి కారణాలు, రైతులను గట్టెక్కించేందుకు కేంద్ర, రాష్ట్రప్రభుత్వాలు తీసుకోవాల్సిన చర్యలు, పొగాకు బోర్డు వ్యవహరించాల్సిన తీరును వివరించారు. ప్రధానంగా ప్రస్తుత మార్కెట్లో వ్యాపారులు గిట్టుబాటు ధరలు ఇచ్చి త్వరితగతిన కొనుగోళు చేసేలా ప్రభుత్వాలు, పొగాకు బోర్డు అధికారులు చర్యలు తీసుకోవాలని సమావేశంలో పాల్గొన్న నాయకులు డిమాండ్ చేశారు.

# కూరపాటి శంకర్ రెడ్డి ఆధ్వర్యంలో పారదర్శకంగా అంగన్వాడీ నియామకాలు.

### ఎంపికైన అభ్యర్థులకు నియామక పత్రాల అందజేత శంకర్ రెడ్డి

సూళ్లూరుపేట డివిజన్ ఇన్చార్జి నాగలాపురం మండలం(ఇదినిజం ప్రతినిధి):తిరుపతి జిల్లా సత్యవేడు నియోజకవర్గంలో ఈరోజు జరిగిన కార్యక్రమంలో నాగలాపురం మండలంలో అంగన్వాడీ ఉద్యోగ నియామక ప్రక్రియను పూర్తిస్థాయి పారదర్శకతతో నిర్వహించి, ఎంపికైన అభ్యర్థులకు నియామక పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో నాగలాపురం తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు టీజీబీ ప్రణీత్ రెడ్డి పాల్గొని నియామక పత్రాలను అందజేసి అభ్యర్థులకు అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం మహిళా సాధికారతకు అత్యంత ప్రాధాన్యత ఇస్తూ అర్హులైన అభ్యర్థులకు అవకాశాలు కల్పిస్తోందని పేర్కొన్నారు. ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టే విధంగా నియామక ప్రక్రియను నిష్పక్షపాతంగా, పారదర్శకంగా నిర్వహించడం జరిగిందని తెలిపారు. నియామక పత్రాలు అందుకున్న వారుఎస్.ఎస్.పురం ఎస్. సంధ్య,నాగలాపురం టౌన్ బీసీ క్వార్టర్స్ ఇందుమతి,ఎంపికైన అభ్యర్థులు తమకు అవకాశం కల్పించిన ప్రభుత్వానికి, ప్రజాప్రతినిధులకు కృతజ్ఞతలు తెలియజేస్తూ, చిన్నారుల సంక్షేమం కోసం అంకితభావంతో పనిచేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమం నాగలాపురం ఐ,టీ,డీ,పీ అధ్యక్షుడు నరేంద్రరెడ్డి, స్కూల్ చైర్మన్ సుబ్రహ్మణ్యం, సబా, పురుషోత్తం, కార్యకర్తలు మరియు గ్రామస్థులు పాల్గొని ఎంపికైన అభ్యర్థులకు శుభాకాంక్షలు తెలిపారు

# మత్తుకు దూరంగా ఉండండి భవిష్యత్తును కాపాడుకోండి.

### గంజాయి నిర్మూలనకు తిరుపతి జిల్లా పోలీసుల ప్రత్యేక కార్యాచరణ. తిరుపతి జిల్లా వ్యాప్తంగా “మెగా గంజాయి టెస్టింగ్” కార్యక్రమాల నిర్వహణ. గంజాయి వినియోగదారులను గుర్తించి కౌన్సిలింగ్ ద్వారా మార్పుకు చర్యలు. యువతను మత్తు పదార్థాల బారిన పడకుండా అవగాహన కల్పిస్తున్న పోలీసులు. డ్రగ్స్ ఫ్రీ తిరుపతి జిల్లా”లక్ష్యంతో నిరంతర చర్యలు.







సూళ్లూరుపేట డివిజన్ ఇన్చార్జి తిరుపతి (ఇదినిజం ప్రతినిధి):. :తిరుపతి జిల్లా పోలీసు శాఖ వారు తేదీ 02.06.2026 దీన మంగళవారం ఈరోజు జరిగిన కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గౌరవ డీజీపీ శ్రీ హరీష్ కుమార్ గుప్తా ఐపిఎస్., గారి ఆదేశాల మేరకు, తిరుపతి జిల్లా ఎస్పీ శ్రీ ఎల్. సుబ్బ రాయుడు, ఐపీఎస్ గారి జిల్లా వ్యాప్తంగా గంజాయి మరియు ఇతర మత్తు ద్బ నిర్మూలనకు పోలీస్ శాఖ విస్తృత చర్యలు చేపడుతోంది. యువతను మత్తు పదార్థాల బారిన పడకుండా కాపాడటం, సమాజాన్ని మత్తు రహితంగా తీర్చిదిద్దడం లక్ష్యంగా ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా తిరుపతి జిల్లా పరిధిలోని ప్రతి సబ్ డివిజన్‌లో సంబంధిత డీఎస్పీల ఆధ్వర్యంలో “మెగా గంజాయి టెస్టింగ్” కార్యక్రమాలు నిర్వహించబడుతున్నాయి. అనుమానిత ప్రాంతాలు, పరిశ్రమలు, కార్మికుల సమూహాలు మరియు ఇతర గుర్తించిన ప్రదేశాలలో గంజాయి పరీక్షలు నిర్వహిస్తూ, మత్తు పదార్థాల వినియోగాన్ని గుర్తించేందుకు ప్రత్యేక చర్యలు చేపడుతున్నారు. గంజాయి పరీక్షల్లో పాజిటివ్‌గా గుర్తించిన వ్యక్తులకు కేవలం చట్టపరమైన చర్యలకే పరిమితం కాకుండా, వారి జీవితాల్లో సానుకూల మార్పు తీసుకురావాలనే ఉద్దేశంతో కౌన్సిలింగ్ కార్యక్రమాలు కూడా నిర్వహిస్తున్నారు. మత్తు పదార్థాల వల్ల కలిగే ఆరోగ్య, కుటుంబ, ఆర్థిక మరియు సామాజిక దుష్పరిణామాలపై అవగాహన కల్పిస్తూ వారిని సన్మార్గంలోకి తీసుకురావడానికి పోలీసులు కృషి చేస్తున్నారు. ఈ నేపథ్యంలో నేడు శ్రీకాళహస్తి సబ్ డివిజన్ పరిధిలో, డీఎస్పీ గారి పర్యవేక్షణలో, తొట్టంబేడు పోలీస్ స్టేషన్ పరిధిలోని కజారియా ఫ్యాక్టరీ మరియు వి-ఫార్మ్ పరిశ్రమల కార్మికులకు మెగా గంజాయి టెస్టింగ్ కార్యక్రమం నిర్వహించబడింది. ఎస్ఐలు, పోలీసు సిబ్బంది సమక్షంలో కార్మికులకు పరీక్షలు నిర్వహించారు. మత్తు పదార్థాల నిర్మూలనలో ప్రజలు, యువత, విద్యాసంస్థలు, పరిశ్రమల యాజమాన్యాలు మరియు తల్లిదండ్రులు పోలీస్ శాఖకు సహకరించాలని తిరుపతి జిల్లా ఎస్పీ శ్రీ ఎల్. సుబ్బరాయుడు, ఐపీఎస్., విజ్ఞప్తి చేశారు. “మత్తుకు దూరంగా ఉండండి భవిష్యత్తును కాపాడుకోండి” అనే సందేశాన్ని ప్రతి ఒక్కరూ ఆచరణలో పెట్టాలని ఆయన పిలుపునిచ్చారు. మత్తు పదార్థాల వినియోగం వ్యక్తి ఆరోగ్యాన్ని మాత్రమే కాకుండా కుటుంబ వ్యవస్థను, సమాజ శాంతి భద్రతలను కూడా తీవ్రంగా ప్రభావితం చేస్తుంది. ముఖ్యంగా యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండి విద్య, ఉపాధి మరియు వ్యక్తిత్వ వికాసంపై దృష్టి సారించాలి. గంజాయి మరియు ఇతర మాదకద్రవ్యాల నిర్మూలనకు తిరుపతి జిల్లా పోలీస్ శాఖ కట్టుబడి ఉంది. మత్తు పదార్థాల అక్రమ రవాణా, విక్రయాలు లేదా వినియోగానికి సంబంధించిన సమాచారం తెలిసిన వెంటనే టోల్ ఫ్రీ నెంబర్లు 1972 ఈగల్ లేదా 112 పోలీసులకు తెలియజేసి ప్రజలు సహకరించాలి. ప్రజల భాగస్వామ్యంతోనే ‘డ్రగ్స్ ఫ్రీ తిరుపతి జిల్లా’ లక్ష్యాన్ని విజయవంతంగా సాధించగలమని తిరుపతి జిల్లా ఎస్పీ శ్రీ ఎల్. సుబ్బరాయుడు, ఐపీఎస్., పేర్కొన్నారు.

# హిజ్రా (ట్రాన్స్జెండర్) సమాజం కోసం ప్రత్యేక ప్రజాదర్బార్

సూళ్లూరుపేట అర్బన్ ((ఇదినిజం ప్రతినిధి): : )సూళ్లూరుపేట నియోజకవర్గం శాసనసభ్యురాలు గౌరవనీయులు డాక్టర్ నెలవల విజయశ్రీ గారి ఆద్వర్యం లో సూళ్లూరుపేట పురపాలక సంఘం పరిధిలోని హిజ్రా (ట్రాన్స్జెండర్) సమాజానికి చెందిన వ్యక్తుల సమస్యల స్వీకరణ మరియు పరిష్కారానికి ప్రత్యేక ప్రజాదర్బార్ కార్యక్రమం శుక్రవారం అనగా 05/06/2026 తేదీన ఉదయం 10.00 గంటలకు సూళ్లూరుపేట ఫ్రీజా కార్యాలయ ఆవరణలోని జవాబ్ యూనిట్ కార్యాలయంలో నిర్వహించబడును. ఈ కార్యక్రమంలో హిజ్రా (ట్రాన్స్జెండర్) సమాజానికి సంబంధించిన సంక్షేమ పథకాలు మరియ సామాజిక సమస్యలకు సంబంధించిన వినతిపత్రాలు ను నియోజకవర్గ



శాసనసభ్యురాలు గౌరవనీయులు డాక్టర్ నెలవల విజయశ్రీ స్వయంగా అర్జీలను పరిశీలించి, సంబంధిత శాఖల ద్వారా పరిష్కారానికి అవసరమైన చర్యలు తీసుకోబడును. ప్రజాదర్బార్కు హాజరయ్యే వారు ఈ క్రింది విషయాలను తప్పనిసరిగా పాటించగలరు:తమ సమస్యను స్పష్టంగా పేర్కొంటూ వినతిపత్రం సమర్పించాలి. వినతిపత్రంలో మొబైల్ నంబర్ను తప్పనిసరిగా నమోదు చేయాలి. ఆధార్ కార్డు జిరాక్స్ ప్రతిని జతపరచాలి. సమస్యకు సంబంధించిన సంబంధిత ధ్రువపత్రాలు మరియు ఇతర పత్రాలను సమర్పించాలి. కావున, సూళ్లూరుపేట పట్టణం పరిధిలోని హిజ్రా (ట్రాన్స్జెండర్) సమాజానికి చెందిన సభ్యులందరూ ఈ ప్రత్యేక ప్రజాదర్బార్ కార్యక్రమంలో పాల్గొని తమ సమస్యలను తెలియజేసి, ప్రభుత్వ సంక్షేమ సేవలను సద్వినియోగం చేసుకోవలసిందిగా కోరడమైనది.

# గిరిజనులు ఎక్కువగా ఉన్న 20 గ్రామాలలో మౌలిక వసతులు తక్షణమే కల్పించాలని...

## జిలా కలెక్టర్ హిమాన్షు శుక్లా:







నెల్లూరు (ఇదినిజం ప్రతినిధి ):జిల్లాలో గిరిజనులు ఎక్కువగా ఉన్న 20 గ్రామాలలో త్రాగు నీరు, విధ్యుత్ మరియు అంతర్గత రోడ్లు వంటి మౌలిక వసతులు తక్షణమే కల్పించాలని జిలా కలెక్టర్ హిమాన్షు శుక్లా సంబదిత అధికారులను ఆదేశించారు.మంగళవారం ఉదయ స్థానిక కలెక్టర్ కార్యాలయములోని తిక్కన ప్రాంగణములో ఐ.టి.డి.ఎ ఆద్వర్యములో జిల్లాస్థాయి సమన్వయ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో యానాదులు, ఎరుకల, సుగాలీలు, చెంచులు మరియు నక్కల వాళ్ళు అధికంగా ఉన్న గ్రామాలలో సంబందిత 24 శాఖలు గిరిజనుల అభివృద్దికి అవసరమైన చర్యలు తీసుకోవాలన్నారు. పరిశ్రమల శాఖనుండి కనీసం 5 మందిని గుర్తించి వారిని ఔత్సాహిక పారిశ్రీమిక వేత్తలుగా ఎదిగే విధంగా 3 నేలల్లోపల తగిన చర్యలు తీసుకోవాలన్నారు. అదేవిధముగా మత్స్య శాఖ కూడా చెరువులు, బోట్ల మంజూరు విషయములో కనీసం 5 మందిని గుర్తించి వారికి అవసరమైన సహాయ సహకారాలు అందిచాలన్నారు. గిరిజనులు ఎక్కువగా ఉన్న ప్రదేశాలలో విధ్యత్ సౌకర్యం కల్పించాలని విధ్యత్ శాఖ అధికారులకు సూచించారు. బడి పిలుస్తోంది కార్యక్రమం ద్వారా గిరిజన పిల్లలను ఎక్కువ మందిని బడులలో చేర్పించాలని సూచించారు. జాతీయ ఉపాధి హామీ పధకంలో పని దినాల కల్పనలో కూడా ప్రాధాన్యత కల్పించాలని సంబందిత అధికారులను ఆదేశించారు. గ్రామీణాభివృద్ధి శాఖ స్వయం సహాయక గ్రూపుల ఏర్పాటులో గిరిజనులకు ప్రాధాన్యత కల్పించాలన్నారు ఈ కార్యక్రమములో ఐ.టి.డి.ఎ పి.డి శ్రీనివాసులు, సంబంధిత శాఖల అధికారులు పాల్గొనారు.

## రేపు లాంచనంగా “అన్న క్యాంటిన్” భవనం ప్రారంభోత్సవం చేయనున్నా సత్యవేడు ఎమ్మెల్యే శ్రీ కోనేటి ఆదిమూలం

**తిరుపతి జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్ వెంకటేశ్వర్ :**



సూళ్లూరుపేట డివిజన్ ఇన్చార్జి సత్య వేడు ఇది నిజం ప్రతినిధి :తిరుపతి జిల్లా సత్యవేడు మండలంలో సత్యవేడు శాసన సభ్యులు శ్రీ కోనేటి ఆదిమూలం గారు మరియు తిరుపతి జిల్లా కలెక్టర్ గారు పర్యటించనున్నారు గ్రామీణ పేదలకు రూ.5 కే భోజనం సత్యవేడు మండలంలో అన్న క్యాంటిన్ ప్రారంభోత్సవం కార్యక్రమానికి ఎమ్మెల్యే శ్రీ కోనేటి ఆదిమూలం గారు మరియు జిల్లా కలెక్టర్ డా×× ఎన్ వెంకటేశ్వర్ గారు పాల్గొంటున్నారు,బుధవారం అనగా 03-06-2026 న ఉదయం 9:00 గంటలకు సత్యవేడు మండలంలో అన్న క్యాంటిన్ భవనం ప్రారంభోత్సవం.ఇప్పటి వరుకు అన్న క్యాంటిన్ ను ఎవరూ తెచ్చింది లేదు,సత్యవేడు మండలం లో అన్న క్యాంటిన్ భవనం ను సత్యవేడు పరిసర ప్రాంతాలలో ఉన్న గ్రామీణ ప్రాంతం వారికి పట్టెడ అన్నం రూ.5 కే భోజనం పెట్టాలని మన ముఖ్యమంత్రి గౌరవనీయులు శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారు కల్పించారు.వారికి కృతజ్ఞత తెలియపరుస్తున్నాం.అదే విధంగా తిరపతి జిల్లా కలెక్టర్ డాశ్రీశ్రీ వెంకటేశ్వర్ గారి సహకారం వుంది వారికి సత్యవేడు ప్రజలందరు కృతజ్ఞత తెలుపుతున్నాం,మొట్టమొదటి సారిగా సత్యవేడు మండలం లో లిఅన్న క్యాంటిన్ ను అన్నదానం సుఖీభవ అని తెలియపరస్తూ, అపర భగీరథుడులా కృషి, పట్టుదలతో సత్యవేడు మండలానికి తీసుకోవచ్చిన మన సత్యవేడు ఎమ్మెల్యే శ్రీ కోనేటి ఆదిమూలం గారికి కృతజ్ఞతలు.ఈ కార్యక్రమమునకు మండలం లోని ఎన్డీయే కూటమి తెలుగుదేశం పార్టీ, బీజేపీ, జనసేన పార్టీల నాయకులు, అన్నిశాఖల మండల అధికారులు మరియు గ్రామ స్థాయి అధికారులు, వివిధ స్థాయి సంఘాల ప్రతినిధులు, మాజీ సర్పంచ్ లు, కార్యకర్తలు మరియు ప్రజాప్రతినిధులు హాజరై విజయవంతం చేయాలని కోరుతున్నారు.

## పట్టణ సమస్యల పరిష్కారానికి చర్యలు చేపట్టాలి ఆర్డీవో, మున్సిపల్ అధికారులకు బీజేపీ కావలి పట్టణ శాఖ వినతి



నెల్లూరుజిల్లా, కావలి, ఇది నిజం ప్రతినిదిభారతీయ జనతా పార్టీ కావలి 1వ పట్టణ శాఖ ఆధ్వర్యంలో పట్టణ అధ్యక్షులు మంద కిరణ్ కుమార్ నాయకత్వంలో సోమవారం ఆర్డీవో కార్యాలయం మరియు మున్సిపాలిటీ కార్యాలయంలో నిర్వహించిన ప్రజా విజ్ఞప్తుల వేదికలో పలు ప్రజా సమస్యలపై వినతి పత్రాలు సమర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, బీజేపీ చేపట్టిన “జనతా వారిది” కార్యక్రమంలో భాగంగా ప్రజల నుంచి వచ్చిన సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్తున్నామని తెలిపారు.కావలి పట్టణ పారిశుద్ధ్య మెరుగుదల కోసం ప్రభుత్వం రూ.29.11 కోట్లతో చేపట్టిన 30 మీణ సామర్థ్యం గల సీవరేజ్ ట్రీట్మెంట్ ప్లాంట్ (ర్యూ) మరియు డ్రైనేజీ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని కోరారు. వర్షాకాలం సమీపిస్తున్నందున పెండింగ్‌లో ఉన్న పనులను పూర్తి చేసి ప్రజలకు ఇబ్బందులు కలగకుండా చూడాలని విజ్ఞప్తి చేశారు.అలాగే రాబోయే ఖరీఫ్ సీజన్‌లో ఎల్‌నినో ప్రభావం నేపథ్యంలో రైతులను ఆదుకునేందుకు ప్రభుత్వం ప్రత్యేక కార్యాచరణ ప్రణాళిక రూపొందించాలని కోరారు. రైతులకు ప్రత్యామ్నాయ పంటలపై అవగాహన, నీటి పొదుపు చర్యలు, వర్షపు నీటి నిల్వకు అవసరమైన పనులు చేపట్టాలని సూచించారు.మున్సిపాలిటీ పరిధిలోని 14, 15 వార్డుల సమస్యలను కూడా అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. 14వ వార్డులోని సర్వే నంబర్ 128 లో హిందూ స్మశానవాటిక అభివృద్ధి, ముసునూరులో మంచినీటి వసతుల మెరుగుదల, వీధి దీపాల ఏర్పాటు,ముసునూరు సెంటర్ లో పబ్లిక్ టాయిలెట్ నిర్మాణం, ప్రతి ఇంటికి తాగునీటి కుళాయి కనెక్షన్లు కల్పించాలని కోరారు.ఈ కార్యక్రమంలో కిసాన్ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు సన్నిగంటి సీనయ్య, జిల్లా బీజేవైఎం కార్యవర్గ సభ్యులు పల్లపోతుల సాయికృష్ణ, పట్టణ ప్రధాన కార్యదర్శి గుడిపల్లిప్రధాన కార్యదర్శి దేవర్ల రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఏఎస్ పేటలో మరియు అనుమసముద్రం లో అంగన్వాడి పిలుస్తుంది కార్యక్రమం







ఏఎస్ పేట (ఇది నిజం ప్రతినిధి హరికృష్ణ) మండల కేంద్రంలో మూడు నుంచి ఆరు సంవత్సరాల పిల్లల కు సంపూర్ణ అభివృద్ధి అంగన్వాడీ కేంద్రాలలో చదివించాలని ప్రాజెక్టు తరఫున అంగన్వాడీ కార్యకర్తలు ఈ అంగన్వాడీ పిలుస్తుంది అనే కార్యక్రమాన్ని మంగళవారం ఏఎస్ పేటలో నిర్వహించారు ఈ కార్యక్రమంలో వయసుకు తగిన ఫ్రీ స్కూల్ విద్య పోషక ఆహారం మరియు ఆరోగ్య పర్యవేక్షణ ఆటల ద్వారా నేర్చుకునే అవకాశాలు ఉన్నత సమగ్ర అభివృద్ధి ప్రత్యేక శ్రద్ధ మహిళా అభివృద్ధి మరియు సంక్షేమ శాఖ ద్వారా కార్యక్రమాలు చేపట్టినట్లు కార్యకర్తలు అవగాహన కల్పించారు ఈ కార్యక్రమంలో అంగన్వాడీ కార్యకర్తలు విజయలక్ష్మి సుశీల సావిత్రి ఇందిరా షకీరా తదితరులు పాల్గొన్నారు అలాగే ఏ ఎస్ పేట మండలంలోని అనుమసముద్రం గ్రామంలో కూడా అంగన్వాడీ పిలుస్తుంది అనే కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు మూడు నుంచి ఆరు సంవత్సరాల పిల్లలు తప్పకుండా అంగన్వాడి కేంద్రాలలో స్కూల్ లలో చదివించాలని అంగన్వాడి ప్రాజెక్టు తరుపున అంగన్వాడీ కార్యకర్తలు గ్రామమంతా కలిసి ర్యాలీ నిర్వహించారు ఈ సందర్భంగా వారు పిల్లల తల్లిదండ్రులకు అంగన్వాడి స్కూల్ లలో పిల్లల్ని చేర్పించి చదివించుకుంటే పిల్లలు పౌష్టికంగా ఆరోగ్యంగా ఉంటారని వయసుకు తగిన విద్యను నేర్చుకుంటారని ఆరోగ్య పరిరక్షణ ఆటల ద్వారా ఉత్తేజంగా ఉంటారని మహిళా అభివృద్ధి మరియు సంక్షేమ శాఖ ద్వారా అవగాహన కార్యక్రమాలు చేపట్టినట్లు కార్యకర్తలు వారికి అవగాహన కల్పించారు ఈ కార్యక్రమంలో అంగన్వాడీ కార్యకర్తలు కే ప్రసన్న సిహెచ్ రూతమ్మ పుష్పలత జెరింతాజ్ బేగం తదితరులు పాల్గొన్నారు

## జనసేన పార్టీ నగర ప్రధాన కార్యదర్శి లింగం శివప్రసాద్ ఆధ్వర్యంలో ఘనంగా ఎమ్మెల్యే సుజనా చౌదరి జన్మదిన వేడుకలు

**మహిళలకు చీరలు, బాటసారులకు మజ్జిగ పంపిణీ చేసిన కూటమి నాయకులు**



ఇది నిజం ప్రతినిధి. విజయవాడ పశ్చిమ నియోజకవర్గం ప్రజానీకానికి అత్యంత తక్కువ సమయంలో ఎమ్మెల్యే సుజనా చౌదరి ప్రజల నమ్మకం సంపాదించుకున్నారనీ జనసేన పార్టీ నగర ప్రధాన కార్యదర్శి లింగం శివప్రసాద్ తెలిపారు. ఈ సందర్భంగా విజయవాడ పశ్చిమ నియోజకవర్గంలో సితార సెంటర్ వద్ద ఎమ్మెల్యే సుజనా చౌదరి జన్మదిన వేడుకలు సేవా కార్యక్రమాలతో కలిసి ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా భారీ కేక్ నీ జనసేన పార్టీ సీనియర్ నాయకులు పెనుగొండ సుబ్బరాయుడు, టీడీపీ రాష్ట్ర కార్యదర్శి బొమ్మసాని సుబ్బారావు, జనసేన పార్టీ సెంట్రల్ ఆంధ్ర జోన్ కన్వీనర్ బాడిత శంకర్, ఎమ్మెల్యే సుజనా చౌదరి కార్యాలయం కార్యదర్శి ప్రతిపాటి శ్రీధర్ కట్ చేశారు. అనంతరం మహిళలకి చీరలు పంపిణీ, బాటసారులకు మజ్జిగ పంపిణీ చేశారు. అనంతరం జనసేన పార్టీ నగర ప్రధాన కార్యదర్శి లింగం శివప్రసాద్ మాట్లాడుతూ విజయవాడ పశ్చిమ నియోజకవర్గం ఎమ్మెల్యేగా సుజనా చౌదరి ఎన్నికైన నాటి నుండి ప్రజా సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తున్నారని తెలిపారు. దానికి నిదర్శనమే విజయవాడ పశ్చిమ నియోజకవర్గం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న నియోజకవర్గాల్లో మొదటి నియోజకవర్గంగా పేరు పొందిందని పేర్కొన్నారు. సీఎం చంద్రబాబు నాయుడు విడుదల చేసిన ర్యాంకింగ్స్ లో కూడా మొదటి స్థానం సంపాదించిందని తెలిపారు. ప్రజలకు అవసరమైన మౌలిక వసతులు సొంత నిధులతో సైతం కల్పించిన ఘనత ఎమ్మెల్యే సుజనా చౌదరికే దక్కింది అన్నారు. ముఖ్యంగా వేసవికాలంలో చల్లటి నీరు పలు ముఖ్య కూడళ్లో పంపిణీ చేయడం, సంవత్సరం పొడవునా మెడికల్ క్యాంపులు నిర్వహించడం ప్రజలు ఎంతగానో స్వాగతించారని పేర్కొన్నారు. కార్పొరేట్ కంపెనీలతో భాగస్వామ్యవై సోషల్ రెస్పాన్సిబులిటీ కింద నిధులు తీసుకువచ్చి నియోజకవర్గాన్ని అభివృద్ధి చేస్తున్నారని వెల్లడించారు. ప్రభు త్వపరంగా కూడా అత్యధిక ని ధులు తీసుకువచ్చి నియో జక వర్గంలో రోడ్లు, డ్రైనేజీలు వే యి స్తున్నారన్నారు.ఈ కా ర్యక్రమంలో జనసేన పార్టీ నా యకులు తిరుపతి సురేష్, గన్ను శంకర్, మరుపిల్ల రాజేష్, అత్తులూరి పెదబాబు, తమ్మిన లీల కరుణాకర్, సమతం సత్తిబాబు, కార్తీక్, జనసేన పార్టీ కార్యకర్తలతో పాటు కూటమి నాయకులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

## విద్యా వ్యాపారాన్ని అణచివేసే వరకు మా పోరాటం ఆగదు.

అనంతపురం, ఇది నిజం ప్రతినిదిపుస్తకాల దోపిడీపై వీజూ కి వినతిపత్రం అందజేసిన ఆల్ ఇండియా స్టూడెంట్ ఆర్గనైజేషన్ (ఆఐసా)." అనంతపురం జిల్లా వ్యాప్తంగా ప్రైవేట్, కార్పొరేట్ పాఠశాలల యాజమాన్యాలు నిబంధనలకు విరుద్ధంగా ఇష్టానుసారంగా పాఠ్యపుస్తకాలను విక్రయిస్తూ సాగిస్తున్న దోపిడీని తక్షణమే అరికట్టాలని డిమాండ్ చేస్తూ ఆల్ ఇండియా స్టూడెంట్ ఆర్గనైజేషన్ రాష్ట్ర కార్యదర్శి నిరంజన్ యాదవ్ ఆధ్వర్యంలో అనంతపురం ఎం.ఈ.ఓ (వీజూ) కి వినతిపత్రం సమర్పించడం జరిగింది. ఈ సందర్భంగా విలేకర్లతో ఆయన మాట్లాడుతూ, ప్రభుత్వ నియమ నిబంధనలను పక్కనబెట్టి ప్రైవేట్ విద్యాసంస్థలు కేవలం లాభార్జనే ధ్యేయంగా విద్యా సంవత్సరం ప్రారంభంలోనే పుస్తకాలు, స్టడీ మెటీరియల్స్ పేరుతో తల్లిదండ్రుల నుంచి వేలాది రూపాయలు గుంజుతూ అక్రమ వసూళ్లకు పాల్పడుతున్నాయని మండిపడ్డారు.



# దాడులు.. ఆపాల్సిందే

## అప్పుడే శాంతి చర్చలు

- అప్పటిదాకా మాటల్లేవన్న ఇరాన్
- అమెరికాకు తేల్చి చెప్పిన టెహ్రాన్
- ఇజ్రాయెల్ బలగాలను ఉపసంహరించుకోవాలని డిమాండ్

ఇరాన్ కీలక నిర్ణయం తీసుకుంది. అమెరికాతో శాంతి చర్చలను తాత్కాలికంగా నిలిపివేస్తున్నట్లు ప్రకటించింది. ప్రస్తుతం లెబనాన్‌పై ఇజ్రాయెల్ దాడులు చేస్తోందని వాటిని ఆపే వరకూ ఎట్టి పరిస్థితుల్లో చర్చలు లేవని తేల్చి చెప్పింది. ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న నానుడి ఇప్పుడు ఇరాన్ అమెరికా యుద్ధంలో సరిగ్గా సరిపోతుంది. శాంతి చర్చలు ప్రారంభమై దాదాపుగా రెండు నెలలు గడుస్తున్నా చర్చల్లో ఎటువంటి పురోగతి కనిపించడం లేదు. ఓసారేమో అమెరికా మొండి చేయడం.. మరోసారేమో ఇరాన్ వెనక్కి తగ్గకపోవడం ఇదే పరిణామాలు కనిపిస్తూ ఉన్నాయి. తాజాగా మరోసారి శాంతి చర్చలను వాయిదా వేస్తోన్నట్లు ఇరాన్ ప్రకటించింది.

(ఇదినిజం ప్రతినిధి):



## దాడులే దాడులు

గత వారం తమ అత్యాధునిక ఎంక్యూ1 డ్రోన్‌ను ఇరాన్ క్షిపణులు కూల్చేసినందుకు ప్రతీకారంగా సోమవారం ఇరాన్‌కు చెందిన రాడార్ వ్యవస్థలపై అమెరికా బాంబుల వర్షం కురిపించింది. డ్రోన్లను ప్రయోగించే ప్రయోగకేంద్రాలనూ అమెరికా లక్ష్యంగా చేసుకుంది. అమెరికా దాడులకు ఇరాన్ ప్రతిదాడులతో ప్రతీకారంతీర్చుకుంది.

## కువైట్‌పై ఇరాన్ క్షిపణుల వర్షం

ఇక ప్రతిగా అమెరికా వైమానిక స్థావరాలకు నిలయమైన కువైట్ పై ఇరాన్ క్షిపణుల వర్షం కురిపించింది. డ్రోన్లతో తెగబడింది. వీటిలో దాదాపు అన్నింటినీ కూల్చేశామని కువైట్ పేర్కొంది. ''అంతర్జాతీయ జలాలపై నిఘా, పర్యవేక్షణ విధుల్లో ఉన్న తమ యూఎస్ ఎంక్యూ 1 డ్రోన్‌ను ఇరాన్ జలసమాధి చేసింది. అందుకే వాళ్ల రాడార్‌లను మేం నాశనంచేశాం. డ్రోన్ లాంచింగ్ సైట్లను బూడిదచేశాం. గ్రౌండ్ కంట్రోల్ స్టేషన్, హార్మూజ్ జలసంధి గుండా మా రక్షణలో వెళ్తున్న వాణిజ్య నౌకలపై దాడికి బయల్దేరినా డ్రోన్లనూ నేలకూల్చాం. ప్రతిగా ఇరాన్ మొదలెట్టిన దాడుల్లో మా బలగాలకు, మా సైనిక సంపత్తికి ఎలాంటి నష్టం వాటిల్ల లేదు''అని అమెరికా సైనిక సెంట్రల్ కమాండ్ ప్రకటించింది.



## ఇజ్రాయెల్ దాడులు.. ఇరాన్ ఆగ్రహం

గాజా, లెబనాన్‌లలో ఇజ్రాయెల్ సైనిక కార్యకలాపాలను తక్షణమే నిలిపివేయాలని, అలాగే లెబనీస్ భూభాగం నుంచి ఇజ్రాయెల్ బలగాలు పూర్తిగా ఉపసంహరించుకోవాలని ఇరాన్ డిమాండ్ చేస్తోంది. ఈ అంశాలపై తమ డిమాండ్లు, తమ మిత్రదేశాల డిమాండ్లు నెరవేరే వరకు చర్చలు పునఃప్రారంభం కావని తెలిపింది. లెబనాన్‌లో ఇజ్రాయెల్ దాడులు ఆగిపోయే వరకు మధ్యవర్తుల ద్వారా అమెరికాతో చర్చలు జరగవని టెహ్రాన్ స్పష్టం చేసింది. కాగా లెబనాన్‌పై ఇజ్రాయెల్ దాడులు కొనసాగిస్తోంది. దక్షిణ లెబనాన్‌లోని 900 ఏళ్ల పురాతన బ్యూఫోర్ట్ కోటను, దాని చుట్టుపక్కల కొండలను ఇజ్రాయెల్ దళాలు స్వాధీనం చేసుకున్నాయి. గత 26 ఏళ్లలో లెబనాన్‌లోకి ఇజ్రాయెల్ చొరబడటం ఇదే అతిపెద్దది. కాగా లెబనాన్‌పై ఇప్పటివరకూ ఇజ్రాయెల్ జరిపిన దాడుల్లో 3,433 మంది ప్రాణాలు కోల్పోయారు.



- కొక్కరొకో..

# ఆ పుంజుకు.. 17 ఏళ్లు!

### భద్రాద్రి జిల్లాలో వింత

- కోడి సహజ వయస్సు ఎనిమిదేండ్లే
- ఎక్కువ కాలం బతికినట్టు రికార్డు
- కుటుంబ సభ్యుడిగా పెంచుకుంటున్న చుంచుపల్లి వాసి

(ఇదినిజం ప్రతినిధి):


సహజంగా కోడి ఆయుష్షు 5 నుంచి 8 సంవత్సరాలు. కానీ చిత్రంగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా విద్యానగర్‌లో నివసిస్తున్న ప్రవీణ్ ఇంట్లో పెరుగుతున్న ఓ కోడి స్వీట్ 16 దాటి 17 లోకి ఎంటర్ అయ్యింది. చుంచుపల్లి మండలం విద్యానగర్ కాలనీ సమీపంలో నివాసం ఉంటున్న చెన్ను ప్రవీణ్ పెంచుకుంటున్న ఒక కోడి అందరినీ ఆశ్చర్యపరుస్తోంది. తన స్నేహితుడు ఇచ్చిన గుడ్లను పొదుగు వేశానని అప్పుడు జన్మించిన ఈ కోడిని తన కుటుంబ సభ్యులు ఎంతో అల్లారు ముద్దుగా పెంచుకుంటూ వస్తున్నారని... తమ కుటుంబంలో ఓ సభ్యుడిగా కలిసిపోయిందని ప్రవీణ్ తెలిపారు. ఇన్ని సంవత్సరాలు నుంచి తమ పెరడు దాటి వెళ్లలేదన్నారు. టింకు అని ముద్దుగా పేరు పెట్టి పిలుచుకుంటామని చెప్పారు.. ఎండాకాలంలో వేడి బాగా ఎక్కువగా ఉంటే కూలర్ వద్ద మాత్రమే పడుకుంటుందన్నారు. సజ్జలు ఇష్టంగా తింటుందని తెలిపారు. ప్రస్తుతం వయసు రీత్యా కొంత ఇబ్బంది పడుతున్నప్పటికీ తెల్లవారు జామున 3.30 కు తప్పకుండా కూత పెడుతుంటుందన్నారు. నడవడానికి కాస్తా తడబడడం వల్ల వైద్యుడి సలహాతో గోర్లు కత్తిరించినట్లు చెప్పారు. ప్రస్తుతం కోడి బరువు 4.5 కేజీలు ఉందని తెలిపారు.

# అమెరికాలో.. గన్‌ఫైర్

- కుటుంబ కలహాలతో ఆరుగురి హత్య
- ఆపై తనను తాను కాల్చుకుని నిందితుడు ఆత్మహత్య
- తూటాలతో రక్తమోడిన మస్కటిన్ టౌన్

(ఇదినిజం ప్రతినిధి):

అమెరికాలో మరోసారి కాల్పుల కలకలం రేగింది. ఐయోవా లోని మస్కటిన టౌన్ తుపాకీ తూటాలతో రక్తమోడింది. ఈ కాల్పుల ఘటనలో ఏడుగురు మృతిచెందారు. మృతుల్లో ఒకే కుటుంబానికి చెందిన ఆరుగురు వ్యక్తులు ఉన్నారు. వారితోపాటు కాల్పులకు పాల్పడిన వ్యక్తి కూడా మరణించాడు. తనను తాను కాల్చుకుని ఆత్మహత్య కు పాల్పడ్డాడు. కుటుంబ కలహాల కారణంగా ఈ కాల్పులు జరిగినట్లు ప్రాథమిక దర్యాప్తులో తేలిందని పోలీసులు వెల్లడించారు. ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు తెలిపారు. ఘటనపై మస్కటిన్పోలీస్ డిపార్ట్‌మెంట్ ప్రకటన చేసింది. అమెరికా కాలమానం ప్రకారం సోమవారం మధ్యాహ్నం 12 గంటల సమయంలో కాల్పుల ఘటన చోటుచేసుకుంది. మధ్యాహ్నం 12:12 నిమిషాలకు 210, పార్క్ అవెన్యూలోని ఒక నివాసంలో కాల్పులు జరిగినట్లు సమాచారం అందింది. సమాచారం అందిన వెంటనే పోలీసులు, వైద్య సిబ్బంది హుటాహుటిన సంఘటనా స్థలానికి చేరుకున్నారు. అక్కడ నలుగురు వ్యక్తులు తుపాకీ తూటాల గాయాలతో రక్తపుమడుగులో పడివున్నారు. అప్పటికే వారంతా మరణించారు.



### లొంగిపోవాలని హెచ్చరించగా..

ఈ కాల్పులకు పాల్పడ్డ నిందితుడిని మస్కటిన్‌కే చెందిన 52 ఏళ్ల ర్యాన్ విల్లిస్ మెక్‌ఫార్లాండ్ గా పోలీసులు గుర్తించారు. పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకునేలోపే నిందితుడు అక్కడి నుంచి పరారయ్యాడు. అయితే కాల్పులు జరిగిన గంట సమయంలోనే అతన్ని రివర్‌ఫ్రంట్ ట్రైల్ వద్ద గల ఫుట్ ఓవర్ బ్రిడ్జి సమీపంలో గుర్తించారు. అతన్ని లొంగిపోవాలని పోలీసులు హెచ్చరిస్తుండగానే అతను తనను తాను కాల్చుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు.

### మృతులందరిదీ ఒకే కుటుంబం

అంతకుముందే 1509 మిల్ స్ట్రీట్, 808 గ్రాండ్‌వ్యూ అవెన్యూలో కూడా కాల్పుల ఘటనలు చోటుచేసుకున్నట్లు పోలీసులకు సమాచారం అందింది. ఆ రెండుచోట్లా కూడా ఒక్కొక్కరు చొప్పున ఇద్దరు మరణించారు. ఇంట్లో మరణించిన నలుగురు, బయట మరణించిన ఆ ఇద్దరూ ఒకే కుటుంబానికి చెందిన వాళ్లుగా గుర్తించినట్లు పోలీసులు తెలిపారు. దాంతో మొత్తం మృతుల సంఖ్య ఏడుకు చేరింది. ఈ దర్యాప్తులో మస్కాటిన్ ఫైర్ డిపార్ట్‌మెంట్, కౌంటీ షెరీఫ్, ఐయోవా స్టేట్ పెట్రోల్, డివిజన్ ఆఫ్ క్రిమినల్ ఇన్వెస్టిగేషన్ వంటి విభాగాలు పాల్గొన్నాయి.

# కావలి నియోజకవర్గ అభివృద్ధి, సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం: ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి

## అడవి రాజుపాలెంలో అట్టహాసంగా 'ఎన్టీఆర్ భరోసా' పెన్షన్ల పంపిణీ
## ఇంటింటికీ వెళ్లి లబ్ధిదారులకు స్వయంగా పెన్షన్లు అందజేసిన శాసనసభ్యులు
## 'ఆపరేషన్ క్లీన్ స్వీప్'లో భాగస్వామ్యం -- రచ్చబండ వద్ద 'ప్రజా దర్బార్'నిర్వహణ



నెల్లూరు జిల్లా,అడవి రాజుపాలెం ,(ఇదినిజం ప్రతినిధి):.కావలి నియోజకవర్గ సమగ్రాభివృద్ధి, ప్రజల సంక్షేమమే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తోందని కావలి శాసనసభ్యులు కావ్య కృష్ణారెడ్డి స్పష్టం చేశారు. సోమవారం కావలి మండలం మద్దురుపాడు పంచాయతీ పరిధిలోని అడవి రాజుపాలెం గ్రామంలో ఎమ్మెల్యే విస్తృతంగా పర్యటించారు. ఈ సందర్భంగా పలు ప్రభుత్వ కార్యక్రమాల్లో పాల్గొని, స్థానిక ప్రజల సమస్యలను స్వయంగా అడిగి తెలుసుకున్నారు. ఇంటింటికీ 'ఎన్టీఆర్ భరోసా గ్రామంలో 'ఎన్టీఆర్ భరోసా' పింఛన్ల పంపిణీ కార్యక్రమాన్ని ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి ప్రారంభించారు. లబ్ధిదారుల ఇళ్ల వద్దకే స్వయంగా వెళ్లి పింఛన్ దారులకు నగదును అందజేశారు. వృద్ధులు, వికలాంగులు, వితంతువులతో ఆత్మీయంగా మాట్లాడి, వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఇంటి వద్దకే పెన్షన్ అందడంపై లబ్ధిదారులు హర్షం వ్యక్తం చేస్తూ ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు. పారిశుద్ధ్య పరిశీలన 'ఆపరేషన్ క్లీన్ స్వీప్ అనంతరం మున్సిపల్, పంచాయతీ అధికారులతో కలిసి ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి గ్రామంలో పర్యటించారు. 'ఆపరేషన్ క్లీన్ స్వీప్' పారిశుద్ధ్య కార్యక్రమంలో భాగంగా వీధులను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. గ్రామాల్లో పారిశుద్ధ్య లోపం లేకుండా నిరంతరం పర్యవేక్షించాలని, సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు.

రచ్చబండ వద్ద 'ప్రజా దర్బార్ అడవి రాజుపాలెం రచ్చబండ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన 'ప్రజా దర్బార్' కార్యక్రమానికి ప్రజల నుండి విశేష స్పందన లభించింది. గ్రామస్తులు తమ నివాస ప్రాంతాల్లోని రోడ్లు, డ్రైనేజీలు, తాగునీరు మరియు ఇతర వ్యక్తిగత సమస్యలపై ఎమ్మెల్యేకు వినతి పత్రాలు (అర్జీలు) సమర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి మాట్లాడుతూ.. ప్రజా సమస్యల పరిష్కారానికి తమ ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. ప్రజల నుంచి వచ్చిన ప్రతి అర్జీని త్వరితగతిన పరిశీలించి, అర్హులైన వారందరికీ న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని అక్కడికక్కడే అధికారులను ఆదేశించారు. గ్రామీణ ప్రాంతాల మౌలిక వసతుల కల్పనకు ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తామని ఈ సందర్భంగా హామీ ఇచ్చారు. ఈ పర్యటనలో స్థానిక ప్రజాప్రతినిధులు, మున్సిపల్, పంచాయతీ రాజ్ శాఖల అధికారులు, సచివాలయ సిబ్బంది మరియు కూటమి నాయకులు, భారీ సంఖ్యలో గ్రామస్తులు పాల్గొన్నారు.

# లారీ ఢీకొని వ్యక్తి దుర్మరణం



నెల్లూరు జిల్లా, కావలి,(ఇదినిజం ప్రతినిధి):కావలిలో మంగళవారం ఉదయగిరి బ్రిడ్జి సెంటర్లో ద్విచక్ర వాహనదారున్ని లారీ వెనుక వైపు నుంచి ఢీకొట్టడంతో అతను అక్కడక్కడే మృతి చెందాడు. వివరాల్లోకి వెళితే జలదంకి ఊరు కి చెందిన తన్నీరు మాల్యాద్రి వయస్సు 45 బేల్దారి మేస్త్రి, వ్యవసాయం, పనులు చేసుకుంటూ జీవన సాగిస్తున్నాడు. అతనికి భార్య ధనమ్మ ఇద్దరు పిల్లలు ఉన్నారు. కుటుంబ పనుల నిమిత్తం జలదంకి నుంచి కావలికి వచ్చిన మాల్యాద్రి పనులు ముగించుకొని జలదంకి వెళుతున్న సమయంలో కావలి బ్రిడ్జి ఎక్కుతుండగా వెనుక వైపు నుంచి వచ్చిన లారీ అతని ఢీకొట్టడంతో అతను అక్కడే అక్కడికక్కడే మృతి చెందాడు. అతని మృతితో అతని కుటుంబ సభ్యులు శోకసముద్రంలో మునిగిపోయారు...

# దాచేపల్లి హోంగార్డు పై కేసు నమోదు



పల్నాడు జిల్లా,(ఇదినిజం ప్రతినిధి):.పల్నాడు జిల్లా దాచేపల్లి మండలం దాచేపల్లెలో హోంగార్డు సుభాని, ఆయన కుమారుడు కలిసి రంగిశెట్టి నాగేశ్వరరావుపై కత్తితో దాడి చేసి గాయపరిచినట్లు దాచేపల్లి సీఐ రాజేష్ తెలిపారు. స్వల్ప వివాదం నేపథ్యంలో జరిగిన ఈ ఘటన కలకలం రేపింది. బాధితుడి ఫిర్యాదు మేరకు పోలీసులు 307 సెక్షన్ కింద కేసు నమోదు చేశారు...మండల పరిషత్ కార్యాలయ సిబ్బంది మాయాజాలం...

# సొంత వాహనాన్ని గవర్నమెంట్ వాహనంగా మార్చిన ఘనులు







నెల్లూరు జిల్లా,(ఇదినిజం ప్రతినిధి):.నెల్లూరు జిల్లా చిల్లకూరు మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో సిబ్బంది ప్రభుత్వ నిబంధనలను తుంగలో తొక్కి ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నారు...నాన్ ట్రాన్స్పోర్ట్ వాహనానికి గవర్నమెంట్ ఆన్ డ్యూటీ అంటూ స్టిక్కర్ వేయించుకొని మోటార్ వెహికల్ యాక్ట్ ను అవమానిస్తూ... దర్జాగా తిరుగుతున్నారు...నాన్ ట్రాన్స్పోర్ట్ వాహనానికి గవర్నమెంట్ ఆన్ డ్యూటీ అని స్టిక్కర్ వేయించుకోవడానికి అనుమతి ఎవరు ఇచ్చారో అర్థం కాని అయోమయ స్థితిలో మండల ప్రజానీకం....చట్టాలను పరిరక్షించాల్సిన అధికారులే చట్టాలను ధిక్కరిస్తుంటే సామాన్య ప్రజల పరిస్థితి ఏమిటి? అంటూ ప్రశ్నలు మొదలవుతున్నాయి... నాన్ ట్రాన్స్పోర్ట్ వాహనానికి గవర్నమెంట్ ఆన్ డ్యూటీ అని రాయడానికి ఏమీ అనుమతులు ఉన్నాయి... ఆ విషయాన్ని =.ు.ా కార్యాలయానికి సమాచార హక్కు చట్టం ద్వారా దరఖాస్తు వంపేయోచనలో మండల ప్రజానీకం ఉన్నారని తెలుస్తోంది...ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి నాన్ ట్రాన్స్పోర్ట్ వాహనానికి గవర్నమెంట్ ఆన్ డ్యూటీ అని రాయడానికి హక్కు ఎవరు ఇచ్చారు అన్న విషయాన్ని విచారణ జరిపించి ప్రజలకు చట్టాల మీద ఉన్న నమ్మకాన్ని కాపాడాలని మండల ప్రజలు కోరుకుంటున్నా..

# సీఎం విజయ్‌కు మాజీ భార్య బిగ్ షాక్.. బీజేపీలో చేరి..?



తమిళనాడు, (ఇదినిజం ప్రతినిధి):ధి.రాజకీయంగా చెక్ పెట్టేందుకు.. విజయ్ మాజీ భార్య సంగీతను రంగంలోకి దింపుతున్న బీజేపీప్రస్తుతం బీజేపీలో ఉన్న ఓ ప్రముఖ నటి.. ఆమెని పార్టీలోకి తీసుకొచ్చేందుకు ప్రయత్నాలు చేస్తున్నారని సమాచారంవిజయ్, సంగీత మధ్య విడాకుల వ్యవహారం నడుస్తున్న నేపథ్యంలో.. విజయ్‌ను పొలిటికల్‌గా చెక్ పెట్టేందుకే బీజేపీ ఈ వ్యూహం రచించినట్టు వార్తలు.చరిత్రగల బాలయోగి గురుకుల పాఠశాల శిథిలావస్తేనా కోటిన్నర రూపాయలతో నూతనంగా నిర్మించిన భవనాలు ప్రారంభం కు నోచుకోక ముందే గాలికి వదిలేశారు

# ఏపీ దేవాదాయ శాఖ మాజీ అసిస్టెంట్ కమిషనర్ శాంతి రిమాండ్ పొడిగింపు..





అమరావతి, (ఇదినిజం ప్రతినిధి): నేటితో శాంతి రిమాండ్ ముగియనుండటంతో, వీడియో కాన్ఫరెన్స్ ద్వారా శాంతిని న్యాయమూర్తి ఎదుట హాజరుపరిచిన ఏసీబీ.. శాంతి రిమాండ్‌ను ఈ నెల 15 వరకు పొడిగిస్తూ ఏసీబీ కోర్టు ఆదేశాలు.. ఆదాయానికి మించి ఆస్తులు కగి ఉన్నారని శాంతిపై కేసు నమోదు చేసిన ఏసీబీ.. ప్రస్తుతం విజయవాడలోని జిల్లా జైలులో జ్యుడీషియల్ రిమాండ్‌లో ఉన్న శాంతి.

# గూలూరు చెరువులో భారీ ఎత్తున గ్రావెల్ డప్పు కలెక్టర్ న్యాయం చేయాలి.

**దళిత గిరిజన సంఘం జిల్లా కార్యదర్శి వై.నందయ్య.**



(ఇదినిజం ప్రతినిధి): వడమాలపేట మండలం ఎస్.బి.ఆర్ పురం పంచాయతీ గూలూరు చెరువు కాలువలో ప్రక్కన వందలాది గ్రావెల్ను డప్పు చేసి ఉన్నారు. చెరువు కాలవలో అనేక కాలువలు కలవు. సుమారు 15 కిలోమీటర్ల అడవి నుండి నీళ్లు చెరువుకి వస్తుంది. అన్నిటికీ ప్రకృతి సంపద గుట్టలను కొల్లగొట్టి కాలువల పక్కన గ్రామాలను డప్పు చేస్తారా...? అసలు చెరువు కాలువలో లోతు చేసి రాతి కట్టడం కట్టాలి, కానీ వందలాది గ్రావెలను కాలువ పక్కన తోలడం వలన భారీ వర్షాలకు వృధాగా గ్రావులు చెరువులోకి పోతుంది. కాలువలు కూడా పూడిపోతుంది. కాలక్రమేన గ్రావెల్ను భూములకు వినియోగించుకుంటారు. ఇతర పనులకు వినియోగించుకుంటారు. ఇరిగేషన్ అధికారులు కూడా అంత గ్రావెల్ ను ఎలా పర్మిషన్ ఇస్తారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు డిప్యూటీ సీఎం కొణిదెల పవన్ కళ్యాణ్ ప్రకృతి వనరులను కాపాడాలని, అనేకమార్లు చెబుతున్న క్షేత్రస్థాయిలో అధికారులు కొంతమంది పట్టించుకోవడం లేదు. గ్రావుల మాఫియా విషయంగా 01/06/2026 వ తేదీన తిరుపతి కలెక్టరేట్ లో జిల్లా రెవెన్యూ అధికారీ జి.నరసింహులు కి పీజీఆర్ఎస్ లో కూడా అర్జీ ఇవ్వడం జరిగింది. స్పందించిన డిఆర్ఓ మైన్స్ మరియు రెవెన్యూ అధికారులతో విచారించి న్యాయం చేస్తామని చెప్పడం జరిగింది. ప్రకృతి వనరులను కాపాడాలని, గ్రావుల మాఫియా వారి పైన చర్యలు తీసుకోవాలని, దళిత గిరిజన సంఘం జిల్లా కార్యదర్శి వై.నందయ్య కోరడమైనది.

# కోట్లాది రూపాయలు భవనాలు శిథిలావస్థకు చేరుతున్న వైనం



(ఇదినిజం ప్రతినిధి): తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు స్వర్గీయ నందమూరి తారక రామారావు బ్రహ్మంగారిమఠం ప్రాంతంపై ఎంతో అభిమానం గలవారు. కడప జిల్లాలోనే మొట్టమొదటిసారిగా 1988వ సంవత్సరంలో బాలయోగి గురుకుల పాఠశాలలో దాదాపు 20 ఎకరాల విస్తీర్ణంలో బ్రహ్మంగారిమఠంలో ఏర్పాటు చేయడం జరిగినది. ఈ గురుకుల పాఠశాలను చూడగానే తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు స్వర్గీయ నందమూరి తారక రామారావు గుర్తుకొస్తారు. అటువంటి గురుకుల పాఠశాల నేడు శిథిలావస్థకు చేరుతుంది. ఇక్కడ ఉన్న గురుకుల పాఠశాలను తోట్లపల్లి లో నూతనంగా నిర్మించిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాలకు తరలించడంతో నేడు మఠం లో ఉన్న గురుకుల పాఠశాల భవనాలు శిథిలావస్థకు చేరుతున్నాయి. ఎంతోమంది ఈ గురుకుల పాఠశాలలో విద్యను అభ్యసించిన వారు వివిధ ప్రభుత్వ రంగాలలో ఉద్యోగాలు కూడా చేస్తున్నారు. అలాంటి పేరు గల గురుకుల పాఠశాలలో ఇంకా అభివృద్ధి చేయకుండా మరొక చోటికి మార్చడంపై పూర్వపు విద్యార్థుల సైతం బాధలను వ్యక్త పరుస్తున్నారు. కనీసం ప్రారంభం కూడా చేయని భవనాలను నిరుపయోగంగా వదిలేశారు. వీటి పైన రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెట్టి ఈ ప్రాంతంలో ప్రభుత్వ ఇంటర్మీడియట్, డిగ్రీ కాలేజ్, ఐటిఐ కాలేజీలను అయినా ఏర్పాటు చేసి కొనసాగించాలని ప్రజలు కోరుకుంటున్నారు.

# హెడ్ కానిస్టేబుల్ కుమారుడు సహా నలుగురు యువకుల అరెస్ట్





గుంటూరు జిల్లా: (ఇదినిజం ప్రతినిధి):గుంటూరు ఎస్పీ కార్యాలయంలో విధులు నిర్వహిస్తున్న హెడ్ కానిస్టేబుల్ కుమారుడు సహా నలుగురు యువకులను పాతగుంటూరు పోలీసులు మాదకద్రవ్యాలు సేవిస్తున్న సమయంలో అదుపులోకి తీసుకున్నారు. నందివెలుగు రోడ్డులోని రైల్వే ట్రాక్ సమీపంలో కొందరు యువకులు ఎండీఎంఏ మాదకద్రవ్యాలు తీసుకుంటున్నట్లు పోలీసులకు సమాచారం అందడంతో, సీఐ వెంకటప్రసాద్ నేతృత్వంలోని బృందం అక్కడికి చేరుకుని పాలవాయి హరికృష్ణ, మిరియాల సాయితేజ, బాదినేడి నాగార్జున, కొమ్మూరి సాయిప్రకాశ్‌లను అదుపులోకి తీసుకుంది. వారి వద్ద నుంచి సుమారు 18 గ్రాముల ఎండీఎంఏ స్వాధీనం చేసుకున్నట్లు పోలీసులు తెలిపారు. అనంతరం కేసు నమోదు చేశామని అన్నారు.

# రాష్ట్రంలో మద్యం దుకాణాలు, బార్ల వద్ద ప్రకటన బోర్డుల నిషేధం.

**ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర.**



అమరావతి , (ఇదినిజం ప్రతినిధి):. రాష్ట్రంలో మద్యం దుకాణాలు, బార్ల వద్ద ఏర్పాటు చేసిన వివిధ ప్రకటన బోర్డులు, హోర్డింగులు, ఫ్లెక్సీలు తదితర అన్ని రకాల ప్రచార సామగ్రిని తొలిగించాలని ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర స్పష్టం చేశారు. ఈ మేరకు ఎక్సైజ్ శాఖ కమీషనర్ చామకూరి శ్రీధర్ కు తొలిగింపు ప్రక్రియ వేగవంతం చేయాలని సూచించారు. ఇటీవల నిర్వహించిన ఎక్సైజ్ శాఖ సమీక్ష సమావేశంలో తీసుకున్న నిర్ణయానికి అనుగుణంగా ఈ కార్యక్రమాన్ని చేపట్టాలని నిర్ణయించారు. ఇప్పటికే జిల్లా స్థాయి అధికారులకు, అసిస్టెంట్, డిప్యూటీ కమిషనర్లకు ఈ విషయంపై కమీషనర్ మార్గదర్శకాలు జారీ చేసారు. దీనికి అనుగుణంగా రాష్ట్ర వ్యాప్తంగా ప్రత్యేక తనిఖీలు నిర్వహిస్తూ, మద్యం విక్రయ కేంద్రాలు, బార్ల వద్ద ఉన్న ప్రకటన బోర్డులపై నిషేధం అమలు చేస్తున్నట్లు మంత్రి తెలిపారు. ప్రభుత్వ ఆదేశాల అమలులో ప్రతి ఒక్కరూ సహకరించాలని మద్యం దుకాణాలు, బార్ యాజమాన్యాలకు అధికారులు సూచించారు. భవిష్యత్తులో కూడా ప్రభుత్వ నిబంధనలను కచ్చితంగా పాటించాలని మంత్రి రవీంద్ర స్పష్టం చేశారు. ప్రభుత్వ ఆదేశాలను ఉల్లంఘిస్తూ ఎటువంటి ప్రకటనలు లేదా ప్రచార సామగ్రిని ఏర్పాటు చేసినా సంబంధిత నిబంధనల ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

# ఆత్మవిశ్వాసానికి ప్రతీకగా...

**కష్టపడి చదివితే ఏదైనా సాధ్యమేనని విద్యార్థుల్లో నమ్మకం నూరిపోస్తుంటారు ఆమె. క్రమశిక్షణ, పట్టుదల ఉంటే విజయం తప్పకుండా సొంతమవుతుందనేది చెబుతారు. జీవితంలో ఎదగడానికి అంగవైకల్యం అడ్డంకి కాదని తానే ఒక ఉదాహరణగా నిలిచారు. వేలాది మంది విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందిస్తూ ముందుకు నడిపిస్తున్నారు. ఆమె పారెళ్ల పుష్పావతి.**



గుంటూరు నగరానికి చెందిన సామ్రాజ్యం, గురుమూర్తి దంపతుల కుమార్తె పుష్పావతి. ప్రస్తుతం మంగళగిరి మండలం పెద వడ్లపూడి మండల పరిషత్ మోడల్ ప్రైమరీ స్కూలులో సెకండరీ గ్రేడ్ టీచర్‌గా పనిచేస్తున్నారు. తండ్రి రిక్షా కార్మికుడు. నలుగురు పిల్లలతో కుటుంబ జీవనం ఎంతో కష్టంగా సాగేది. అయినప్పటికీ విద్యే పేదరికాన్ని పారద్రోలే ఆయుధమని నమ్మి కిరోసిన్ దీపం వెలుగులో కష్టపడి చదివారు. డీఎస్సీలో ర్యాంకు సాధించి 1995లో సెకండరీ గ్రేడ్ టీచర్‌గా ఉద్యోగ జీవితాన్ని ప్రారంభించారు. గుంటూరులోని శ్రీ శారదా నికేతన్‌లో ప్రాథమిక విద్య, బండ్లమూడి హనుమాయమ్మ పాఠశాలలో ఉన్నత విద్య పూర్తి చేశారు. ఆర్‌వీఆర్ కళాశాలలో బీఈడ్, నాగార్జున విశ్వవిద్యాలయంలో ఎంఏ పూర్తి చేశారు.

1998లో 'అక్షర దీప్తి' కార్యక్రమంలో భాగంగా గ్రామాల్లో వయోజనులకు రాత్రి బడులు నిర్వహించి అనేక మందిని అక్షరాస్యులుగా తీర్చిదిద్దారు. తాను పనిచేసిన బేతపూడి గ్రామంలో పాఠశాలకు వెళ్లని పిల్లలు, వయోజనులకు సాయంత్రం వేళ ఉచితంగా బోధించేవారు.

2000లో మంగళగిరి మండలానికి గర్ల్స్ చైల్డ్ డెవలప్‌మెంట్ ఆఫీసర్‌గా పనిచేశారు. బాలికల విద్యాభివృద్ధికి కృషి చేశారు. మూఢనమ్మకాలకు వ్యతిరేకంగా విద్యార్థుల్లో శాస్త్రీయ అవగాహన పెంచుతున్నారు. సృజనాత్మకతను ప్రోత్సహిస్తూ 'జాయ్‌ఫుల్ లెర్నింగ్' పద్ధతిలో బోధిస్తున్నారు. పిల్లలను యూ ఆకారంలో కూర్చోబెట్టి బోధించడం ద్వారా అందరూ చదువులో రాణించేలా ప్రోత్సహిస్తున్నారు. వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ చూపుతూ వారిలో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందిస్తున్నారు.

తల్లి ప్రేమకు దూరమైన ఇద్దరు పిల్లలను 2001లో అక్కున చేర్చుకుని సొంత పిల్లల్లా పెంచి పెద్ద చేశారు. ప్రస్తుతం వారు సాఫ్ట్‌వేర్ ఇంజనీర్లుగా స్థిరపడి గౌరవప్రదమైన జీవితాన్ని గడుపుతున్నారు. ఇది ఆమె నిస్వార్థ సేవాభావానికి నిదర్శనం. లాక్‌డౌన్ సమయంలో ఆన్‌లైన్ తరగతులు నిర్వహించారు. కరోనా కష్టకాలంలో ఇంటింటికీ తిరిగి నిత్యావసరాలు, దుప్పట్లు, మాస్కులు పంపిణీ చేశారు. పేదలకు మందులు కూడా అందజేశారు. తాను చదివిన పాఠశాలలో ఓఎస్ఏ సభ్యురాలిగా కొనసాగుతూ పేద విద్యార్థులకు ఆర్థిక సహాయం చేస్తున్నారు.

పుష్పావతి మంచి గాయని కూడా. సామాజిక అంశాలకు సంబంధించిన పాటలను సందర్భానుసారంగా ఆలపించడంలో ఆమెకు ప్రత్యేక నైపుణ్యం ఉంది. పలు వేదికలపై పాటలు పాడారు. బాలోత్సవాల కమిటీ నిర్వహించే పోటీలకు న్యాయనిర్ణేతగా వ్యవహరించారు. ఆమె చేసే సామాజిక సేవా కార్యక్రమాలకు కుటుంబ సభ్యులంతా అండగా నిలుస్తున్నారు. ఏపీఎస్‌పీడీసీఎల్‌లో ఏఈగా పనిచేస్తున్న భర్త ఏడుకొండలు సహకరిస్తున్నారు. చిన్న కుమారుడు ఎంబీబీఎస్ పూర్తి చేసి పీజీకి సిద్ధమవుతున్నారు. పుట్టుకతో వచ్చిన వైకల్యాన్ని బలహీనతగా కాకుండా ప్రేరణగా మలుచుకున్న పుష్పావతి నిజమైన స్ఫూర్తిదాయని.

కాలిగ్రఫీ నిపుణులు ఉప్పాల రామ్మోహన్‌రావు వద్ద శిక్షణ పొందిన ఆమె, గత నాలుగేళ్లుగా గుంటూరు, తెనాలి, మంగళగిరి, చిలకలూరిపేట ప్రాంతాల్లో వందలాది మంది ఉపాధ్యాయులు, విద్యార్థులకు ఉచితంగా కాలిగ్రఫీ నేర్పిస్తున్నారు. ఇప్పటివరకు సుమారు 90 వేల మంది ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు ఉపాధ్యాయ బృందంతో కలిసి శిక్షణ ఇచ్చారు. ఎస్సీఈఆర్‌టీ ద్వారా ప్రభుత్వ పాఠ్యపుస్తకాల తయారీ విభాగంలో కూడా ఆమె తన ప్రతిభను చాటుతున్నారు. ప్రయత్నం చేస్తే దేన్నయినా సాధించొచ్చు. అందుకు నేనే ఒక నిదర్శనం అంటూ - విద్యార్థులకు ప్రేరణగా నిలుస్తుందని ఆమె కృషి అభినందనీయం!

**– యదవల్లి శ్రీనివాసరావు**





## ఆత్మవిశ్వాసానికి మించిన ఆయుధం లేదు!



చదువుతో పాటు సంస్కారాన్ని కూడా నేర్పిస్తున్నాం. పిల్లలు భావి భారత పౌరులుగా ఎదగాలంటే చదువుకునే రోజుల్లోనే సరైన మార్గనిర్దేశం అవసరం. ఆత్మవిశ్వాసానికి మించిన ఆయుధం మరొకటి లేదని విద్యార్థులకు చెబుతుంటా. పట్టుదల, క్రమశిక్షణతో కృషి చేస్తే జీవితంలో ఏదైనా సాధించవచ్చని తెలియజేస్తున్నా. సామాజిక సేవా కార్యక్రమాల్లో పాల్గొనడం నాకు ఆనందాన్ని ఇస్తుంది.

**– పారెళ్ల పుష్పావతి, సెకండరీ గ్రేడ్ టీచర్, పెదవడ్లపూడి, మంగళగిరి మండలం, గుంటూరు జిల్లా.**

# ఎండలతో నిస్సత్తువ




ఎండలు మండిపోతున్నాయి. జూన్ వచ్చినా ఉష్ణోగ్రతలు రికార్డు స్థాయిలో నమోదవుతున్నాయి.
ఉష్ణోగ్రతలు తగ్గే వరకు జాగ్రత్తలు తీసుకోవాలంటున్న వైద్యులు
తీసుకునే ఆహారం, పని సమయాల్లో మార్పులు చేసుకోవాలని సూచన

ఎండలు మండిపోతున్నాయి. జూన్ వచ్చినా ఉష్ణోగ్రతలు రికార్డు స్థాయిలో నమోదవుతున్నాయి. ఉదయం నుంచే సూర్యుడు తన ప్రతాపం చూపుతుండడంతో జనం బయటికెళ్లాలంటేనే భయపడుతున్నారు. ఇంట్లో ఉన్నా ఎండ వేడిమి, ఉక్కపోతతో ఇబ్బంది పడాల్సి వస్తోంది. మధ్యాహ్నం సమయంలో వేడిగాలులతో ఏ వస్తువు ముట్టుకున్నా కాలిపోతున్నది. వేసుకున్న దుస్తులు సైతం గరంగరంగా మారి శరీరం చెమటతో తడిసిపోతున్నది. ఎండల ప్రభావంతో నోరు ఎండిపోవడం, శరీరం నీరసించడం, తల తిరగడం, విరేచనాలు తదితర సమస్యలు ఉత్పన్నమవుతున్నాయి.

**గుండె జబ్బు బాధితుల ఇలా చేయాలి**

ఎండాకాలంలో గుండెజబ్బు బాధితులు నీటి, ఉప్పు శాతం కాసింత పెంచాలి. 1.5 లీటర్ల నుంచి 2 లీటర్ల వరకు నీళ్లు తాగొచ్చు. ఎండ తీవ్రతను బట్టి మందుల డోసును మార్చుకోవాల్సి ఉంటుంది. ఉదయం 6 గంటల కంటే ముందు, రాత్రి 9 గంటల తరువాతనే నడక, ఇతర వ్యాయామాలు చేయాలి. జీర్ణం అయ్యే ఆహారం మాత్రమే తీసుకోవాలి. ఈ కాలంలో కాళ్ల నొప్పులు, బాగా నిద్ర వస్తున్నట్లు అనిపిస్తే వైద్యులను సంప్రందించాలి.

**తేలికైన ఆహారం తీసుకోవాలి**


ఎండాకాలంలో ప్రతి ఒక్కరూ తేలికగా జీర్ణమయ్యే ఆహారం తీసుకోవాలి. బిర్యానీ, మాంసం, చికెన్, చేపలు, నూనె పదార్థాలు, ఆల్కహాల్, స్పైసీ ఫుడ్, పచ్చళ్లు వంటి వాటికి దూరంగా ఉండాలి. కాఫీ, టీ, కూల్‌డ్రింక్స్, ఐస్‌క్రీమ్ తీసుకోకూడదు. పచ్చని ఆకు కూరలు, కూరగాయలు, పండ్లకు ప్రాధాన్యం ఇవ్వాలి. కీర, దోస, పుచ్చ నేరుగా గానీ వాటితో చేసిన జ్యూసులు గానీ తాగాలి. మజ్జిగ, కొబ్బరినీళ్లు, చెరుకు, నిమ్మ, బత్తాయి, నారింజ రసాలు, బార్లీ, సబ్జా గింజలు తీసుకోవాలి. ఎండకు రక్షణగా గొడుకు, టోపీలు, లూజుగా ఉండే హెల్మెట్‌ను ధరించడం మంచింది. వదులుగా ఉండే కాటన్ దుస్తులను వేసుకోవాలి.

**పిల్లలు, వృదుల విషయంలో..**

వడదెబ్బ తగిలిన పిల్లలు త్వరగా సొమ్మసిల్లిపోతారు. వళ్లు వేడిగా ఉంటే తడిగుడ్డతో తుడవాలి. మూత్ర విసర్జన సక్రమంగా ఉండకపోతే ద్రవ పదార్థాలు ఇవ్వాలి. చక్కర తక్కువగా ఉన్న పండ్ల రసాలు ఎక్కువగా ఇవ్వాలి. ఇంటిలో సాధ్యమైనంత వరకు వేడి లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలి. శీతల పానియాలు ఎట్టి పరిస్థితుల్లో ఇవ్వొద్దు. దూర ప్రయాణాలు తెల్లవారుజాము, సాయంత్రం సమయాల్లో ఏర్పాటు చేసుకోవాలి. వృద్ధులు నీడపట్టునే ఉండాలి. ఇంటిలో స్పీడ్‌గా తిరిగే ఫ్యాన్ గాలికి కూడా వడదెబ్బ తగిలే ముప్పు ఉంది. శరీరం ఎక్కువ శ్రమకు గురికాకుండా చూసుకోవాలి. అకస్మాత్తుగా బీపీ పెరిగితే ఆస్పత్రిలో చేర్పించాలి.బాధితున్ని చల్లని ప్రదేశానికి తరలించాలి. గాలి, వెలుతురు ప్రసరించే ప్రదేశాల్లో పడుకోపెట్టాలి. వేసుకున్న దుస్తులను తొలగించి, చల్లటి బట్టతో శరీరాన్ని తుడవాలి. ఉప్పు, పంచదార కలిపిన నీళ్లు, కొబ్బరి నీళ్లను గంట గంటకు తాగించాలి. కొందరికి ఫిట్స్ రావడం, కోమాలోకి జారుకోవడం ఇబ్బందులు ఉంటే వెంటనే అస్పత్రికి తరలించాలి.

**చెమట పట్టకపోవడం హీట్ స్ట్రోక్‌కు సంకేతం**

శరీరం పూర్తిగా వేడెక్కిపోవడం, చెమట పట్టకపోవడం, మాట్లాడలేకపోవడం, అకస్మాత్తుగా కుప్పకూలిపోవడం వంటి లక్షణాలు హీట్ స్ట్రోక్‌కు సంకేతాలు కావొచ్చు. సరైన సమయంలో చికిత్స అందకపోతే ఇది ప్రాణాపాయానికి దారితీయొచ్చు. వృద్ధులు, చిన్నపిల్లలు, గర్భిణులు, షుగర్, బీపీ, గుండె సంబంధిత వ్యాధులతో బాధపడుతున్న వారికి ముప్పు ఎక్కువ. ఎండలో తిరిగే డెలివరీ సిబ్బంది, ట్రాఫిక్ పోలీసులు, నిర్మాణ కార్మికులు, ఆటో డ్రైవర్లు, చిరువ్యాపారులు జాగ్రత్తగా ఉండాలి.



# ధనుష్ రాజకీయ ఎంట్రీపై దర్శకుడు కామెంట్!



అంతేకాదు ఈ విజయం చూసి అప్పట్లో ఎన్టీఆర్ ని గుర్తు చేసిన వాళ్ళు కూడా లేకపోలేదు. అలా సినిమాలతో సత్తా చాటి ఇటు రాజకీయాల్లో కూడా చక్రం తిప్పుతున్నారు. సినిమా రంగానికి,రాజకీయ రంగానికి మంచి అవినాభావ సంబంధం ఉంది. సినిమాల ద్వారా ప్రేక్షకులను ఎంటర్టైన్ చేసిన సెలబ్రిటీలు పాలిటిక్స్ లోకి అడుగుపెట్టి ప్రజలకు మంచి చేసే దిశగా అడుగులు వేస్తున్నారు. ముఖ్యంగా గత 3,4 సంవత్సరాలుగా పవన్ కళ్యాణ్ , కమల్ హాసన్ లాంటి సినీ సెలబ్రిటీలు ఒకవైపు సినిమాలలో మరొకవైపు రాజకీయాలలో సత్తా చాటుతుంటే.. ఇటీవల కోలీవుడ్ స్టార్ హీరో విజయ్ దళపతి కూడా పార్టీ పెట్టిన కొన్ని నెలల్లోనే ఏకంగా తమిళనాడుకి ముఖ్యమంత్రిగా అవతరించి అందరి దృష్టిని ఆకర్షించారు. అంతేకాదు ఈ విజయం చూసి అప్పట్లో ఎన్టీఆర్ ని గుర్తు చేసిన వాళ్ళు కూడా లేకపోలేదు. అలా సినిమాలతో సత్తా చాటి ఇటు రాజకీయాల్లో కూడా చక్రం తిప్పుతున్నారు. నెట్టింట వైరల్‌గా మారిన కెవిన్! ఇలాంటి కొంతమంది సెలబ్రిటీలను ఆదర్శంగా తీసుకొని మరి కొంతమంది సెలబ్రిటీలు రాజకీయ రంగం వైపు అడుగులు వేయడానికి ఆసక్తి కనబరుస్తున్న విషయం తెలిసిందే ఈ క్రమంలోనే కోలీవుడ్ నాట నటుడిగా, దర్శకుడిగా, నిర్మాతగా కూడా మరింత సక్సెస్ అందుకున్న ధనుష్ కూడా రాజకీయ రంగ ప్రవేశం చేస్తారు అంటూ ఒక వార్త గత కొంతకాలంగా సోషల్ మీడియాలో వినిపిస్తున్న వేళ.. ఈ వార్తలకు మరింత ఆజ్యం పోశారు ఆయన తండ్రి ప్రముఖ దర్శకుడు కస్తూరి రాజా. ఇటీవల ఒక ఈవెంట్ లో పాల్గొన్న కస్తూరి రాజా తన కొడుకు, మనవళ్ళు భవిష్యత్తులో రాజకీయాల్లోకి వచ్చే అవకాశం ఉందని వెల్లడించారు. తాజాగా ఒక ఈవెంట్ లో పాల్గొన్న ఆయనకు ధనుష్ పొలిటికల్ ఎంట్రీ పై ఒక ప్రశ్న ఎదురయింది. దానికి ఆయన మాట్లాడుతూ.." ఆసక్తి ఉన్నవారు ఎవరైనా సరే రాజకీయాల్లోకి వెళ్లే హక్కు ఉంటుంది. నా కొడుకు , మనవళ్ళు కూడా ఆ దారిలో వెళ్లొచ్చు" అంటూ తెలిపారు. సీఎం విజయ్ తరహా లోనే ధనుష్ కూడా అభిమాన సంఘాల ద్వారా కొన్నేళ్లుగా సేవా కార్యక్రమాలు చేస్తున్న విషయం తెలిసిందే. మరి కస్తూరి రాజా చెప్పిన మేరకు ధనుష్ కూడా త్వరలో రాజకీయరంగ ప్రవేశం చేస్తారా అనే కామెంట్లు వ్యక్తం అవుతున్నాయి. ఇక దీనిపై పూర్తి నిజాలు తెలియాలి అంటే దీనిపై ధనుష్ స్పందించే వరకు ఎదురు చూడాల్సిందే. ధనుష్ విషయానికి వస్తే.. ఈ మధ్యకాలంలో వరుస పెట్టి సినిమాలు చేస్తూ ప్రేక్షకులను అలరిస్తున్నారు. అందులో భాగంగానే ఇటీవల కుబేర, ఇడ్లీ కడై, తేరే ఇష్క్ మే వంటి చిత్రాలతో ప్రేక్షకులను అలరించిన ఈయన.. ఇప్పుడు ఇళయరాజా బయోపిక్ తో త్వరలో ప్రేక్షకుల ముందుకు రానున్నారు. అలాగే ధనుష్ 56 సినిమాలో కూడా నటిస్తున్నారు ఈ చిత్రానికి మారి సెల్వరాజ్ దర్శకత్వం వహిస్తున్నారు. ఏదేమైనా ధనుష్ భాషతో సంబంధం లేకుండా పాన్ ఇండియా భాషలలో సినిమాలు చేస్తూ భారీ పాపులారిటీ సొంతం చేసుకుంటున్నారు.

## 'పెద్ది' ఈవెంట్స్:

# 'ఫ్లో'లో మాట జారితే ఎందుకింత రాద్ధాంతం?



మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ తన సినిమా -పెద్ది-ని పీక్స్ లో ప్రమోట్ చేస్తున్న సంగతి తెలిసిందే. మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ తన సినిమా -పెద్ది-ని పీక్స్ లో ప్రమోట్ చేస్తున్న సంగతి తెలిసిందే. ఇప్పటికే ఉత్తరాది, దక్షిణాదిలో కీలక నగరాలన్నిటినీ చుట్టేసారు. మొన్న భోపాల్ (మధ్యప్రదేశ్), నిన్న విజయవాడ (ఆంధ్రప్రదేశ్) ఈవెంట్లలో అతడి ఈవెంట్ కి ఊక వేస్తే రాలనంతమంది ఫ్యాన్స్ పోటెత్తారు. అయితే ఇంత పెద్ద ఈవెంట్లలో చరణ్ చాలా అరుదుగా, పొరపాటున నోరు జారినందుకు ట్రోలర్స్ యధావిధిగా విమర్శించడం మొదలు పెట్టారు. నెట్టింట వైరల్‌గా మారిన కెవిన్! రామ్ చరణ్ ఇప్పటికే రెండుసార్లు తన మాట జారారు. అయితే అది కావాలని చేసినదా? -పెద్ది- సినిమా ప్రమోషనల్ ఈవెంట్లలో ఎంతో ఎమోషనల్ అవుతున్న చరణ్ ఫ్లోలో మాట్లాడేప్పుడు పొరపాటున మాట జారారని అందరికీ లైవ్ గా చూస్తున్నవారికి అర్థమవుతూనే ఉంది. అయినా ట్రోలర్లు మాత్రం తమ పని మానలేదు.. చరణ్ ని టార్గెట్ చేసన్తానే ఉన్నారు. ఇంతకుముందు భోపాల్ ఈవెంట్లో టీమిండియా ఫేసర్ బుమ్రా గురించి మాట్లాడుతూ పొరపాటున -ఫుట్ బాల్ ఆటగాడు- అని అన్నారు. అతడికి అభిమానిని అని చెబుతూనే ఆయన ఈ మాట అనడం బుమ్రా అభిమానుల హృదయాలను గాయపరిచిన మాట వాస్తవమే అయినా.. అక్కడ సందర్భం ఏమిటి? ఎందుకు రామ్ చరణ్ తడబడ్డారు? అన్నది కూడా గమనించడం చాలా ముఖ్యం. మధ్యప్రదేశ్ లాంటి చోట్ల తన ప్రాంతానికి సంబంధం లేని మనుషుల మధ్య అంతమందిని చూసి ఎంతో ఎమోషనల్ అయిపోయిన చరణ్ పొరపాటున ఒకసారి -బీహార్ వాసులు- అనేసారు.. మరోసారి -బుమ్రా ఫుట్ బాల్ ఆటగాడు-! అంటూ నోరు జారడంతో చాలా రాద్ధాంతమే చేసారు ట్రోలర్లు. అయినదానికి కానిదానికి ట్రోలింగ్ చేస్తూ వినోదం పొందడం ఈ డిజిటల్ యుగంలో నిత్యం చూస్తున్నదే అయినా అక్కడ సమయం సందర్భం ఎందుకు పొరపాటు జరిగిందో కొంచెం కూడా ట్రోలర్లు పట్టించుకోలేదు. భారీ జనసందోహం మధ్య జనం చాలా ఎగ్జయిట్ అయి, ఎమోషనల్ గా మాట్లాడేప్పుడు దొర్లిన పొరపాటు అది. ఇప్పుడు -పెద్ది- విజయవాడ ఈవెంట్లోను చరణ్ పొరపాటున మాట జారారు. తన -పెద్ది- నిర్మాత సతీష్ కిలారు సెట్లో మూడు షిఫ్టులు తమతో పాటే ఉండి ఎలా హార్డ్ వర్క్ చేసారో చరణ్ తన మాటల్లో చెప్పారు.. --సెట్ కి వచ్చి ఇలా టీ తాగి అలా వెళ్లిపోయే నిర్మాతలనే చూసాన--ని.. సతీష్ అలాంటి నిర్మాత కాదని కాంప్లిమెంట్ ఇచ్చిన చరణ్ ఫ్లోలో మాట్లాడేప్పుడు నిర్మాతనుద్ధేశించి మాట్లాడుతూ -వెన్నుపోటు- అంటూ పదం జారారు. ఆ తర్వాత పెద్ది టీమ్ కు -వెన్నెముక-గా నిలిచారని సరి చేసుకున్నారు.

# బన్నీ 'రాకా' పై మరో క్రేజీ రూమర్ !

ఐకాన్ స్టార్ అల్లు అర్జున్, స్టార్ డైరెక్టర్ అట్లీ' సినిమా 'రాకా' అప్ డేట్ కోసం బన్నీ ఫ్యాన్స్ ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. ఐతే, మలయాళ బ్యూటీ ఫెమినా జార్జ్ ఈ సినిమాలో యాక్ట్ చేస్తోంది. ఇప్పటికే ఆమె 'రాకా' యూనిట్ లో చేరింది. వచ్చే షెడ్యూల్ లో ఈ మూవీ టీమ్ లోకి మరో హీరోయిన్ కూడా వచ్చి చేరనుంది. సినిమాలో మంచి ఎమోషన్స్ ఉన్నాయని.. పైగా పాత్రలు కూడా ఎక్కువ ఉన్నాయని.. త్వరలోనే మరో యంగ్ హీరోయిన్ కూడా ఓ ఎమోషనల్ పాత్రలో నటించబోతుందని తెలుస్తోంది. ప్రస్తుతం రాకా షూటింగ్ ముంబయిలో వేసిన ప్రత్యేకమైన సెట్ లో నడుస్తోంది. బన్నీ ఈ సినిమా షూటింగ్ లో బిజీగా ఉన్నాడు. కాగా భారీ స్థాయిలో, భారీ బడ్జెట్‌తో తెరకెక్కుతున్న ఈ సినిమాలో యాక్షన్ అద్భుతంగా ఉంటుందట. ఈ మూవీలో దీపికా పడుకోణె హీరోయిన్ గా నటిస్తోన్న సంగతి తెలిసిందే. అన్నట్టు ఈ సినిమాలో దీపికా పడుకోణెతో పాటు మృణాల్ ఠాకూర్ కూడా హీరోయిన్ గా నటిస్తోంది. అలాగే, జాన్వీ కపూర్ కూడా మరో హీరోయిన్ గా నటిస్తోంది.




# పవన్ కళ్యాణ్ బ్యూటీకి గ్లోబల్ రేంజ్..



ఆ దేశ పర్యాటక రంగానికి బ్రాండ్ అంబాసిడర్ గా బాధ్యతలు! పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ హీరోయిన్ గా తనకంటూ మరింత పేరు సొంతం చేసుకున్న ప్రియాంక మోహన్ కి తాజాగా గ్లోబల్ స్థాయి గుర్తింపు లభించింది. పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ హీరోయిన్ గా తనకంటూ మరింత పేరు సొంతం చేసుకున్న ప్రియాంక మోహన్ కి తాజాగా గ్లోబల్ స్థాయి గుర్తింపు లభించింది. ఆ దేశ పర్యాటక రంగానికి బ్రాండ్ అంబాసిడర్ గా ఆమె బాధ్యతలు స్వీకరించింది. ఈ విషయాన్ని ఆమె స్వయంగా తన ఇంస్టాగ్రామ్ ఖాతా ద్వారా పంచుకోవడంతో సినీ సెలబ్రిటీలు, అభిమానులు ఆమెకు శుభాకాంక్షలు తెలియజేస్తున్నారు. మరి అసలు విషయం ఏమిటో ఇప్పుడు చూద్దాం. దక్షిణ కొరియా పర్యాటక రంగానికి బ్రాండ్ అంబాసిడర్ గా ప్రియాంక మోహన్ ఎంపికయ్యారు. కొరియా టూరిజం ఆర్గనైజేషన్ ఈమెను గౌరవ రాయబారిగా నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది.సోమవారం సియోల్ లో జరిగిన ఒక అధికారిక కార్యక్రమంలో ప్రియాంక మోహన్ ఈ బాధ్యతలను స్వీకరించారు. కొరియా పర్యాటక శాఖ ప్రెసిడెంట్ పార్క్ సుంగ్ - హ్యాక్ చేతుల మీదుగా ఆమె ఈ నియామక పత్రాన్ని అందుకున్నారు. ఇక రెండు దేశాల (ఇండియా - కొరియా ) మధ్య పర్యాటక రంగాన్ని కొత్త పుంతలు తొక్కించడంలో ప్రియాంక నియామకం కీలక పాత్ర పోషిస్తుందని కొరియా టూరిజం ఆర్గనైజేషన్ ప్రతినిధులు ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ గౌరవ అధికారాన్ని స్వీకరించిన తర్వాత ప్రియాంక దీనిపై స్పందిస్తూ.. "ఈ అరుదైన గౌరవం లభించడం పట్ల కొరియా ప్రభుత్వానికి, కొరియా టూరిజం ఆర్గనైజేషన్ కి నా హృదయపూర్వక కృతజ్ఞతలు. కొరియన్ సంస్కృతి, అక్కడి సంప్రదాయాలు నన్ను ఎప్పుడూ కూడా ఆకట్టుకుంటూనే ఉంటాయి. ముఖ్యంగా భారతీయ ప్రేక్షకులకు కొరియన్ సంస్కృతిని మరింత దగ్గర చేయడానికి నా వంతు కృషి నేను చేస్తాను" అంటూ తన అభిప్రాయాన్ని పంచుకుంది. పైగా ఇందుకు సంబంధించిన ఫోటోలను ఇంస్టాగ్రామ్ వేదికగా షేర్ చేసింది. ప్రియాంక కొరియా టూరిజం ఆర్గనైజేషన్ కి బ్రాండ్ అంబాసిడర్ గా నియమితురాలు అవడంతో అసలు సౌత్ బ్యూటీకి ఆ దేశంలో ఇలాంటి గౌరవమైన అధికారం లభించడమేంటి అంటూ కొంతమంది నెటిజన్స్ తమ అభిప్రాయాలను వ్యక్తం చేయగా.. అసలు విషయంలోకి వెళ్తే నెట్ ఫ్లిక్స్ లో విడుదలై ఇండో కొరియన్ వెబ్ ఫిలిం మేడ్ ఇన్ కొరియా చిత్రంలో ప్రియాంక ప్రధాన పాత్రలో నటించిన విషయం తెలిసిందే. ఈ సినిమాతో కొరియన్ ఆడియన్స్ కి కూడా ఈమె దగ్గరయింది.. ఇకపోతే ఈ సినిమాతో పాటు ఓజీ , డాన్, డాక్టర్ , నాని గ్యాంగ్ లీడర్ వంటి చిత్రాలతో ఈమెకు ఉన్న భారీ ఫాలోయింగ్ దృష్టిలో పెట్టుకొని కొరియా ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుంది. మరి ఈ గౌరవ పదవిలో ప్రియాంక తనను తాను ప్రూవ్ చేసుకొని.. అక్కడి రంగానికి ఆదాయాన్ని ఏ విధంగా తెచ్చిపెడుతుందో చూడాలి. ఇకపోతే ఈ స్థానంలో గతంలో హాలీవుడ్ కొరియన్ స్టార్ నటుడు పార్క్ బో - గమ్ వంటి ప్రముఖులు కొరియా పర్యాటక రంగానికి ప్రాతినిధ్యం వహించగా.. ఇప్పుడు ఆ స్థానంలోకి ప్రియాంక మోహన్ చేరారు





Printed, Published & Owned by Madala Venkata Seshagiri, Printed at M/S Bhanuprakash Power Printers, H.N. 4-9309, Osmansahebpet, Nellore - 524002
and Published from H.No. 20-11, Flat No 306, 3rd Floor, Nalanda Apartments, Tekkemitta, Nellore - 524003,
Editor, Mandala Venkata Seshagiri, RNI Regd. No : APTEL/2012/45871, Ph: 0861-2322688, Cell: 93980 90609, idhinijamNellore @gmail.com